స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎస్. నరోత్తమరెడ్డి ఎం,ఏ

సంపుటి 16 • సంచిక 11 | హైద్రాబాద్ 11-1-63 శుక్రవారం • 6 పేజీలు 7 నయాపైసలు

101794

భారతీయ కేంద్ర పొగాకు సంఘము

న్యూఢిల్లీ, జనవరి 10: భారతీయ కేంద్ర పొగాకు సంఘము యొక్క 25 వ సమావేశం 1963 జనవరి 19 వ తేదీన హైదరాబాదులో భారత ప్రభుత్వము వ్యవసాయ కమీషనరు డాక్టర్ జె.ఎస్. పటేల్ అధ్యక్షత క్రింద జరుగుతుంది. ఈ సమావేశానికి ఇతరులతోపాటు కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖ, వాణిజ్య మంత్రిత్వశాఖలకు చెందిన ఉద్యోగులు, ఎక్కువగా పొగాకు పండించే రాష్ట్రాల వ్యవసాయ శాఖల డైరెక్టర్లు. మార్కెటింగ్, తనిఖీ డైరెక్టరేటు కార్యాలయం, పొగాకు ఎగుమతి అభివృద్ధి సంఘాల ప్రతినిధులు, పొగాకు ఉత్పత్తిదారులు, పొగాకు వర్తకులు, ఉత్పత్తిదారుల సహకార సంఘాలు, వాణిజ్యం, పరిశ్రమమండలి శాలూకు ప్రతినిధులూ హాజరౌతారు.

బంగారు- వెండి వ్యాపారం స్తంభన

బొంబాయి, జనవరి 10

నేటినుండి బంగారు కంట్రోలు నిబంధనలు అమలులోకి వచ్చినందు వల్ల బొంబాయినగరములో బంగారము వ్యాపారము పూర్తిగా స్తంభించి పోయింది. బంగారు వ్యాపారస్తులకు ప్రభుత్వం లైసెన్సుల జారీచేసేవరకు బంగారు వ్యాపార సంస్థలన్నీ తమ వ్యాపారాన్ని కట్టివేయగలవు. బంగారము మరియు వెండిని శుద్ధపరచే యూనిట్ల పరిస్థితిగూడా ఇంతే.

మద్రాస్ కలకత్తా ఢిల్లీ నగరాలలో గూడా వెండి బంగారు మార్కెట్లలో స్తంభన ఏర్పడింది. బంగారము కంట్రోలు నిబంధనల అమలుతో పాటు వెండిని వాయిదా వ్యాపారాన్ని గూడా ప్రభుత్వం నిషేధించిన వంగతి పత్రికా పాఠకులు ఎరుగుదురు.

రాష్ట్ర వైద్యకళాశాలల్లో సీట్ల హెచ్చింపు, షర్తుల సడలింపు

అవాంతర పరిస్థితిలో సైన్యంలోచేరే డాక్టర్లు నర్సుల విషయమై మేజర్ రావు ప్రకటన

హైద్రాబాద్, జన 10

ఆంధ్రప్రదేశ్ లోని 40 మంది ప్రయివేటు ప్రాక్టిషనర్లతో కలిపి మొత్తం 240 మంది డాక్టర్లు సైన్యంలోచేరి సేవ చేయడానికి సంసిద్ధతను తెలివినట్లు రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ డయిరెక్టర్ మేజర్ కె.ఎన్. రావు నేడు విలేఖరులకు తెలిపారు.

వీరిలో 70 మందిని ఇంటర్వ్యూ చేశారని, వారిలో 50 మంది సైన్యములోచేరి పనిచేయదగిన సౌష్ఠవము కలిగి ఉన్నారనీ, వారు త్వరలోనే సైన్యములో చేరుతారనీ మేజర్ రావు అన్నారు.

1961 లో జారీ అయిన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు ననుసరించి ప్రతి ప్రభుత్వ డాక్టరూ సైన్యములో మూడేళ్ళపాటు పనిచేయాలి. ఈ మేరకు ప్రభుత్వం సైన్యములో చేరి పనిచేయాల్సి ఉన్న ప్రభుత్వ డాక్టర్లు 450 మంది ఉన్నారు. అవసరమయిన వారిని సైన్యములో చేరాలని ఆదేశించినప్పుడు వెళ్ళడానికి సంసిద్ధంగా ఉండాలని కూడా వారికి తెలుపబడింది. సైన్యములో చేరి సేవచేయదలిచిన 120 మందినర్సులలో 70మంది అందుకు తగి ఉన్నట్లు ఇంటర్వ్యూలో తేల్చబడినదనీ వారు కూడా తొందరలోనే చేరుతారనీ మేజర్ రావు చెప్పారు.

వైద్య కళాశాలలలో సీట్ల హెచ్చింపు

జాతీయ అవాంతరపరిస్థితి దృష్ట్యా దేశంలో డాక్టర్ల డిమాండు తీర్చే నిమిత్తం రాష్ట్రంలోని ఆరు ప్రభుత్వ వైద్య కళాశాలలలోను అడ్మిషన్ల సంఖ్యను 600 మంది 800 వరకు పెంచే విద్యా సంవత్సరం నుండి పెంచ నిర్ణయించినట్లు కూడా మేజర్ రావు చెప్పారు. కాకినాడ, వరంగల్ లలోని రెండు ప్రయివేటు వైద్యకళాశాలల్లో కూడా సీట్లు హెచ్చించడానికి అనుమతి ఇవ్వబడగలదట.

ఈ అవాంతర స్థితిలో మెడికల్ గ్రాడ్యుయేట్లకుగల ఒక యేడాది ఇంటర్న్‌షిప్ మరకు కూడా తొలగించబడుతున్నదనీ, కొత్తగా డాక్టర్ అయిన వారికి నిర్బంధింపబడిన ఏడాది హౌస్‌మన్ షిప్‌కై ఏ సైనిక ఆసుపత్రిలో వయువా ఆరునెలలు పని చేసిన వారికి ఆసర్తీసు ఈఏడాది హౌస్‌మన్ షిప్ క్రింద లెక్కకు తీసుకోబడగలదనీ కూడా మేజర్ రావునేడు వెల్లడించారు

వైద్యవిద్యార్థులకై మూడు పరీక్షలు

రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాల అధికారులు వైద్యవిద్యార్థుల నిమిత్తం యిప్పుడు ఏటా రెండుపరీక్షలు జరుపుతున్నారు, ఇకముందు మూడు పరీక్షలు నిర్వహించడానికి ఒప్పుకున్నారని శ్రీ రావు అన్నాడు. కేంద్ర ప్రభుత్వమయితే ఏటా నాలుగు పరీక్షలు నిర్వహించాలని సూచించింది. అవాంతరపరిస్థితిలో ఏటా ఒకసారిశాక రెండుసార్లు పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ విద్యార్థులకు పరీక్షలు జరుపబడుతాయట.

అగిలరీ నర్సుల శిక్షణ

మరోవారము దినాల్లో ఆగ్జిలరీ నర్సుల శిక్షణతరగతులు ప్రారంభింపబడుతాయనీ మొదటి జట్టుగా 150 మందిని ఎంపికచేస్తారనీ ఈ శిక్షణ పొందినవారు తమ ఉద్యోగాల్లో ఉండగా పొందే మామూలు శిక్షణ పొందడానికి అనుమతించ బడుతారనీ అయితే స్వల్పకాలిక శిక్షణ పొందిన నర్సులు సైన్యములో చేరే వీలుండదనీ మేజర్ రావు తెలియజరిచారు.

సాదా మెడికల్ నిపుణుల్ని తయారుచేసే నిమిత్తము కూడా ఏర్పాట్లు జరిగాయని ఆయనచెప్పారు.

నర్సులుగా ఇక మగవారిని చేర్చుకోరు

నర్సుల శిక్షణకు నర్సుల ఉద్యోగాలకు యికపై మగవారిని చేర్చుకోరాదని కూడా నిర్ణయించ బడినట్లు మేజర్ రావు ప్రకటించారు. ప్రభుత్వోద్యోగాల్లో యిప్పుడు 200 మంది మగనర్సులున్నారు.

మందుల ధరలు

మందుల ధరలు పెంచకుండా రాష్ట్రప్రభుత్వం తగు జాగ్రత్తలు గయికొన్నదనీ అన్ని మందులధరలూ దుకాణాల్లో జాబితాలు కట్టబడ్డాయనీ ధరలు పెంచేవారిపై తగుచర్యలు తీసుకోబడగలవనీ మేజర్ రావు అన్నారు.

కటాంగాలో రాకెటోత్పత్తి స్వేచ్ఛ

తుదిదశను గ్రాంతియుతంగానే సమితి సాధిస్తుందని

రాల్ఫ్‌బంచ్

లియోపాల్డ్‌విల్, జన 10

కటాంగాలో రాకెటోత్పత్తి స్వేచ్ఛను సమితి సాధించడానికి చివరదశ చర్యలన్నీ శాంతియుత పద్ధతుల్లో సాగగలవని ఉథాంట్ కాంగో ప్రతినిధి డా॥ రాల్ఫ్‌బంచ్ గత రాత్రి అన్నాడు.

కటాంగా పై సమితి చర్యలను మూడురోజులపాటు పరిశీలించి బంచ్ గత రాత్రి తిరిగివచ్చాడు. ఒకప్రశ్నకు జవాబిస్తూ రాల్ఫ్‌బంచ్ సమితి యిప్పుడిక పోంబే అనుమతితోనుగాని అంగీకారంతోనుగాని మరింతెందుకైనగాని ఆగబోదన్నాడు.

ఐక్యరాజ్యసమితి ఒక ప్రభుత్వము లాగ వ్యవహరించదలుస్తున్నదనే ప్రకటనల్ని సమితి ఖండించగలదన్నాడు. కాంగో కేంద్రప్రభుత్వ సేనలు ఎలిజబెత్‌విల్ చేరడానికి సమితి అనుమతిస్తుందా అన్న ప్రశ్నకాతడు ఆ విషయము కాంగో కేంద్రప్రభుత్వం నిర్ణయించుకోవాలన్నాడు.

తేరళలో రిటైర్మెంటు వయస్సు

ప్రభుత్వము పెంచదలచలేదట

త్రివేండ్రం, జన 10

ప్రభుత్వోద్యోగుల రిటైర్మెంటు వయస్సును 55 నుండి 58కి పెంచాలని కేరళప్రభుత్వం తలపెట్టరంలేదు. నిన్న రాష్ట్ర శాసన సభలో ఒక ప్రశ్నకు జవాబుగా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ యీ సమాచారము వెల్లడించారు.

ప్రకటన

ఇందు మూలముగా సకల జనులకు తెలియ జేయునది యేమనగా మా యొక్క కార్యక్షేత్రము వ ఇతర కార్యకలాపాలు ఎక్కువ ఉన్నందున నా వేపునుండి మా గురుమూర్తి గా నున్న శ్రీ గురుమూర్తి వంబిలోబేల్మి సాకిన్ నారాయణ పేటకు ముఖ్త్యార్ ఆమ్ (Power of attorny)గా నియమించడి అధికారాలు ఇవ్వబడి యుండెను.

కాగా ఇప్పుడు నేను గురుమూర్తి గారి యొక్క ముఖ్త్యార్ ఆమ్ వ గుమాస్తా పదవిని రద్దు చేయుచు తెలుపునది యేమనగా ఆ యన చర్యలు నమ్మకముగా లేనివిగా కనబడుచున్నవి.

కావున మా కు సంబంధించిన అధికారులేగాని లేక మా యొక్క ఆసామిలు, కౌలుదార్లులేక కిరాయదారులేగాని ఏలాంటి రకం గురుమూర్తికి తెల్లించ కూడదు. అట్టి రకం వాకు స్వంతముగా తెల్పి ఇచ్చి వా రసీదు పొందవలయును. లేని పక్షమున ఇట్టి రకం జవాబ్ దారు మీరే ఉండగలరు. వాపై ఏలాంటి జవాబ్ దారి ఉండనేరదు.

ఇట్లు

మాణిక్ రావు అంతు

వారాయణ పేట,

జిల్లా మహబూబ్ నగర్

ఆక్సిజన్ సభలో బాంబు ప్రయోగంవల్ల నల్గురిమృతి

మరో 85 మందికి గాయాలు

ఆక్సిజన్, జనవరి 10

ఆక్సిజన్‌లోని కిరాడా స్టేడియములో మొన్నజరిగిన సభలో అధ్యక్షుడు డా॥ కుక్విమా హాజరయిన ఒకసభ మీద చేతిబాంబు ప్రయోగము జరిగినప్పుడు దానివల్ల నలుగురు చనిపోయారనీ 85మంది గాయపడ్డారనీ అధికారికముగా వెల్లడయింది.

రెండు రవాణా విమానాలు

అమెరికా సైనిక సహాయములో భాగంగా రాక

న్యూఢిల్లీ, జన 10

అమెరికా సైనిక సహాయములో భాగంగా రెండు కెనెడియన్ జారిబో మీడియం టైప్ రవాణా విమానాలు మొన్నరాత్రి వచ్చినవి. వీనిని యునైటెడ్ స్టేట్సు నుండి భారత వైమానికులే నడిపించుకొని వచ్చారు.

ఎలిజబెత్‌విల్‌లో షోంబేకు స్వేచ్ఛ

భూదగ్ధవిధానం అనుసరిస్తానని ప్రకటించగా నిర్బంధానికై సమితిఇచ్చిన తొలిఆదేశాలు రద్దు

న్యూయార్క్, జనవరి 10

కటాంగా అధ్యక్షుడు మోసేషోంబేకు గృహనిర్బంధంలో ఉంచాల్సిందిగా ఐక్యరాజ్యసమితి తన కాంగో దళాలకు ఆదేశాలిచ్చింది. కోల్వెజి నగరంలో ప్రవేశించడానికి సమితికి షోంబేఅనుమతి నిచ్చిన తన ప్రకటనల నిజాయితీని ఋజువు చేసుకోనిదే ఆతనితో యిక పర్యేమయం అనవసరమని ఉథాంట్ ఒకప్రకటన చేశాడని సమితి ప్రతినిధి తెలిపాడు. నేటి మధ్యాహ్నం తాజాగా అంది న్యూయార్క్ వర్తమానప్రకారం షోంబేగృహనిర్బంధ ఉత్తర్వును సమితి రద్దుపరిచినట్లు వెల్లడించబడింది.

నేడు సమితికి చెందిన ఇథోపియా ఇండియాదళాలు తొలేసియాకు ఎలిజబెత్‌విల్ సకాయా రోడ్డును నిరాటంకం కావించుకోవాలని బయలుదేరాయి-

సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ ప్రకటన ఆధారంగా సమితి దళాలకు షోంబేను గృహ నిర్బంధంలో ఉంచాలని గత రాత్రి ఆదేశాలివ్వబడ్డాయని తొలి ప్రకటనల్లో ఉంది.

ఐక్యరాజ్యసమితి దళాలు కోల్వెజి మీద దాడి జరిపేట్లయితే తాను భూదగ్ధ విధానాన్ని అమలు పరిచి తీరుతానని షోంబే నిన్నమరో పత్రికా గోష్ఠిలో ప్రకటించాడు. అంతకుముందు ఒక ప్రకటనలో ఉథాంట్ వధకాన్ని తాను అమలు పరచడానికే ఎలిజబెత్‌విల్ వచ్చానని తెలిపిన విషయం పాఠకులకు తెలిసినదే.

అవసరమైతే తివ్రబల ప్రయోగం ద్వారా నైనా సరే యీ వాదాంతానికి కోల్వెజి పట్టణాన్ని వశపరచుకోడానికి సమితి కృతనిశ్చయమైఉన్నట్లు ఒక ప్రతినిధి తెలిపాడు కూడా.

సమితి ఆదేశాల ప్రకారం నిన్న రాత్రికి రాత్రే ఎలిజబెత్‌విల్‌లో షోంబేను గృహ నిర్బంధంలో ఉంచినట్లు తొలివార్తల ప్రకారం ప్రకటింపబడింది కూడా.

నేపా అధికారుల బృందం

సెంగె గ్రామానికి ప్రయాణం

కేజ్‌పూర్, జనవరి 10

నేలాకు దక్షిణంగా ఆరు మైళ్ళ దూరంలోగల సెంగె గ్రామానికి నేపా సివిల్ అధికారుల బృందం దిరాంగ్ నుండి ప్రయాణమైంది. ఈ అధికారుల బృందం రైతీయులు తవాంగ్‌ను ఖాళీ చేసిన వెంటనే అక్కడికి వెళ్ళగలదు.

హోంగార్డు దళాల ఏర్పాటు

రాష్ట్రాలకు కేంద్రాదేశం

న్యూఢిల్లీ, జన 10

విమానాల దాడుల నుండి రక్షణకయి అనుసరించే కందకాల త్వరగా క్లారౌట్ లాంటి కార్యక్రమాలకన్నా హోంగార్డుదళాల యేర్పాటు విస్తరణయి ఎక్కువ శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర హోం మంత్రాంగం ఆదేశాన్ని ఇచ్చింది.

ఐరోపా ఉమ్మడిమార్కెట్

1శాతం ఫలితాన్నిస్తుందని

మాక్మిలన్

లండన్, జనవరి 10

ఐరోపా ఉమ్మడి మార్కెటులో బ్రిటన్ చేరే విషయములో 1968 వ సంవత్సరం సంతృప్తికర ఫలితాలనీయగలదన్నఆశాభావాన్ని బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ నిన్న వెల్లడించాడు. మాక్మిలన్ నిన్న బర్మింగ్‌హాం కామర్స్ ఛేంబర్ సమావేశములో ప్రసంగిస్తూ 1962 లో యీ సమస్యపై చాలా కాలం సంప్రదింపులు తుదముట్టిన చర్చలూ జరిగాయని కామన్వెల్తు దేశాల నుండి విడిపోకుండానే బ్రిటన్ చాల ప్రయోజనకరపాత్ర వహించగలదని దీనివల్ల తేలిందనీ అన్నాడు.

కాగా ఐరోపాఉమ్మడిమార్కెట్‌లో బ్రిటన్ చేరిక విషయమై 1962 సన్నాహాల సంవత్సరమైతే 1963 ఫలితాల సంవత్సరం అని మాక్మిలన్ అన్నాడు.

కలకత్తాలో మశూచి

కలకత్తా, జనవరి 10

ఈనెల 5 వ తేదీతో అంతమైన వారంలో మశూచివల్ల కలకత్తాలో 53 మంది చనిపోయారు. అంతకు ముందు వారంలో మశూచి వల్ల 28 మంది చనిపోయారు.

బంగారు కంట్రోలు నిబంధనల ప్రభావం

సాధారణ ప్రజలపై కన్నా ధనికుల మీదే అధికం

న్యూఢిల్లీ, జనవరి 10

నేడుఅమలులోకివచ్చినబంగారు కంట్రోలు నిబంధనలవల్ల సాధారణ ప్రజలు మరియు మధ్య తరగతి వారికి నష్టమేమీ ఉండదని, వివాహ సమయాలలో బంగారు వస్తువుల బహూకరించే ధనికులు మరియు తమ అక్రమ లాభాల బంగారములోకి మార్చుకునే వ్యాపారస్తులపై ఈనిబంధనలు పరిమితుల విధించి బంగారము దొంగ రవాణాను నిర్మూలించ ఉద్దేశిస్తున్నదని తెలుపబడుతున్నది.

ఈ నిబంధనల క్రింద ఎవరైనా ఎన్ని ఆభరణాలనైనా కల్గిఉండవచ్చు. వాని వివరాం ప్రభుత్వానికి తెలుపాల్సిన అవసరములేదు. ఈ నగలుకాక వ్యక్తులు, దేవాలయాలు మతసంస్థలు ఇష్టమువలకన్నా ఎక్కువ బంగారాన్ని ప్రభుత్వానికి తెలపవలసరము లేకుండా ఉంచుకోవచ్చు. మధ్య తరగతి కుటుంబాలలో చాలావరకు నాల్గు కిలోలకన్నా ఎక్కువ బంగారాన్ని కల్గి ఉండవు.

ఇప్పుడు నగలరూపములో ఒక వ్యక్తి ఎంతైనా బంగారాన్ని ఉంచుకోవచ్చు. కాని ముందు నగలరూపములో బంగారాన్ని ఉంచుకొనడంపై గూడా పరిమితి ఏర్పరచబడవచ్చు. వివాహాలులాంటి శుభ సమయాలలో బంగారు స్లేట్లు, టీ సెట్లు, సిగరెట్ కేసులు లాంటివి బహూకరించడము ఇక జరుగకపోవచ్చు. ఇట్టి వస్తువులు తయారుచేయడానికి పరిమితులు కావాలి. ఇప్పుడు మనదేశానికి దొంగరవాణాగా చేరవేసిన బంగారాన్ని మార్కెట్‌లో సులభముగా వదలవీలుండేది, ఇక ముందుండదు. నగల రూపములోలేని బంగారాన్ని లైసెన్సుపొందినబంగారు వ్యాపారస్తులే కొనవీలవుతుంది. వారు ఆ లెక్కలను పక్కమముగా ఉంచాల్సి ఉంటుంది. లేనిచో వారిపై చర్య తీసుకోబడుతుంది. లైసెన్సురద్దు చేయబడటమేకాక వారివద్దగల బంగారము నిలువ జప్తు చేసుకోబడుతుంది.

బంగారము దొంగరవాణా చాలావరకు ఈ చర్యలవల్ల నిరోధింపబడటముతోపాటు విదేశాలనుండి బంగారాన్ని దిగుమతిచేసుకొనే అవకాశాలు ప్రస్తుతానికి లేనందున కోలారు బంగారు గనులలో ఉత్పత్తిఅయ్యే బంగారము మార్కెటులో పెట్టే అవకాశం లేనందునను నగల తయారికి బంగారం బాబావు దొరకదనే చెప్పాలి.

అందువల్ల బంగారునగల దుకాణాలకు చాలావరకు పనిఉండదు. ప్రభుత్వం జారీచేసిన బంగారు కంట్రోలు నిబంధనలలో గ్రామాలలోని కంసాలులప్రసక్తి లేదు. కావున వారిస్థితి లాభసాటిగానే ఉంటుందనవచ్చు. ఇక బంగారు నగల తయారీలో ఇప్పుడున్నట్టుగా 2. క్యారెట్ల బంగారము ఉండదు, 14 క్యారెట్ల బంగారమే ఉంచవలెనని కావున ఉన్నబంగారముతో రాగి కలుపడం ద్వారా ఎక్కువ నగలను చేయించుకోవచ్చును.

బంగారు కంట్రోలు బోర్డు

బొంబాయి, జనవరి 10: ప్రభుత్వము కొత్తగా నియమించిన బంగారు కంట్రోలు బోర్డు తొలిసమావేశము ఈనెల 16లేక 17వ తేదీన జరుగుతుంది. ఇక్కడి రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులో ఈ బోర్డు కార్యాలయము తెరువబడింది.

బంగారము కంట్రోలు బోర్డుకు జి.వి. కోడక్ అధ్యక్షులు, బి. ఎస్. రెడ్డి, ఎ.లక్ష్మి సభ్యులు డాక్టరు ఎస్. ఎ. శర్మ కార్యదర్శి. దేశపు అన్ని ప్రాంతాలలో కేంద్ర ఎక్సైజు అధికారులు బంగారు వ్యాపారస్తుల వద్దకు వెళ్ళి వారివద్దగల బంగారము నిల్వల లెక్కల సేకరించారు.

శ్రీ పి. జె. బెనర్జీ ఆగమనం

న్యూఢిల్లీ, జన 10

చైనా ప్రధాని చౌ ఎన్ లే నుండి ప్రధాని నెహ్రూకు ప్రత్యేక సందేశాన్ని తీసుకొని పెకింగ్‌లోని భారత దౌత్య ప్రతినిధి డాక్టరు పి. జె. బెనర్జీ నేడు ఢిల్లీకి చేరారు. ఆయన హాంగ్ కాంగ్ నుండి నిన్న కలకత్తా చేరుకొని యీ ఉదయం అక్కడ నుండి విమానములో ఢిల్లీ చేరుకున్నారు.

శ్రీ బెనర్జీ ప్రధాని నెహ్రూను కలసి చౌ ఎన్ లే సందేశాన్ని అందజేశాడు.

వెండి వాయిదా వ్యాపారం నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 10

వెండి వాయిదా వ్యాపారాన్ని భారత ప్రభుత్వం నిషేధించింది. ఈ నిషేధపుత్తర్వు వెంటనే అమలులోనికి వస్తుంది. ఈ సందర్భంగా నిన్న గజెటు ప్రకటన వెలువడింది.

శ్రీమతి సిరిమావో ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 10

కొలంబో సమావేశరాజ్యాల ప్రతిపాదనల ప్రధాని నెహ్రూకు వివరించి ఇండియా-చైనా సరిహద్దు వివాద శాంతియుత పరిష్కారానికై కృషి చేయనిలోన్ ప్రధాని శ్రీమతి బండారు నాయకే నేటి రాత్రి ఇక్కడికి వచ్చారు.

పాలం విమానాశ్రయంలో ప్రధాని నెహ్రూ కేంద్ర మంత్రి మండలి సభ్యులు ప్రభుత్వ ఉన్నతాధికారులు వీరికి స్వాగతం చెప్పారు.

వీరికి స్వాగతం చెప్పిన కేంద్ర మంత్రి మండలి సభ్యులలో హోం మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ఆహార మంత్రి ఎస్. కె. పాటిల్, న్యాయ మంత్రి ఎ. కె. సేన్ వాణిజ్య పరిశ్రమల మంత్రి కె. సి. రెడ్డి కలరు.

శ్రీమతి బండారు నాయకే భారత దేశంలో అయిదు రోజులుంటారు. రేపు రాజఘాట్‌లో గాంధి సమాధిని దర్శించిన మీదట ప్రధాని నెహ్రూను కలుస్తారు. మధ్యాహ్నం ఉప రాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్‌ను కలవగలరు.

విమానం మండి దిగగానే ప్రధాని నెహ్రూ ముందుకు వెళ్ళి కరచాలనం చేశారు. ఢిల్లీ మేయర్ బండారు నాయకేను పుష్ప మాలాలంకృతం చేశారు.

చైనా ఉల్లంఘనలు

నేపాలో 84 మార్లు జరిగాయి

న్యూఢిల్లీ, జనవరి 10

చైనా ఏకపక్షంగా యుద్ధ విరమణను ప్రకటించిన తర్వాత నవంబర్ 21 నుండి డిసెంబర్ 25 వ తేదీ వరకు 84 మార్లు నేపాలో పోరాట విరమణను ఉల్లంఘించిందని భారత విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఈ ఉల్లంఘనలు రుపార్, కాకు, దిరాంగ్, కలాబ్టాంగ్, తెంగాలోయ, మోర్షింగ్‌లలో జరిగినవి. ఈ అన్ని చోట్ల భారత సైనికులపై చైనీయులు మరియు మిషిన్ గన్‌లతో కాల్పుల జరిపారు చైనీయులు

నగర కార్పొరేషన్ 1963-64 బడ్జెటు

హైద్రాబాదు, జనవరి 10

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ 1962-64 సంవత్సర బడ్జెటులో ఆదాయము వ్యయం దాదాపు సమానముగా చూపబడినవి. నికింద్రాబాదు డివిజనుతో సహా కార్పొరేషను ఆదాయము 1963-64 లో రు.1,8404.2 ఉండగలదని అంచనా వేయబడింది.

కార్పొరేషను బడ్జెటును జనరల్ బాడీసమావేశములో నేడు ప్రతిపాదిస్తూ స్టాండింగ్ కమిటి చైర్ మెన్ బనారసీలాల్ గుప్త రు45లక్షల మేరకు కార్పొరేషను నిల్వందిపైన వ్యయం ఉండగలదని సూచించారు ఈ మొత్తములో సూపర్ వైజరీ చార్జీలుగూడా చేరి ఉన్నవి. 1962-63లో డ్రయినేజి పన్ను రు.96'8 ఉండగా 1963-64 లో ఇదిఅదనముగా రు.188వేలు ఉండగలదని లెక్కకట్టబడింది. కార్పొరేషను యొక్క హైద్రాబాదు, నికింద్రాబాదు డివిజనులలో కార్పొరేషను పన్నులవల్ల రు 8149840 ఆదాయము ఉండగలదు. దీనిలో భూమి మరియు బిల్డింగులు పన్ను జనరల్ టాక్సు రు. 7450 వేలు, డ్రయినేజి టాక్సు రు 189వేలు ఉంటుంది. ఇంకా నీటిపన్ను రు 49840, లైటు పన్ను రు 61వేలు, పఫాయిపన్ను రు. 410 వేలు, వృత్తిపన్ను, కళకాలు పన్ను రు 590 వేలు మరియు రు 176 వేలు అన్నాయి పన్ను రు 8885 వేలు ఉంటుంది.

పంచశీలాలకు బదులు పంచశూలాలు

నెల్లూరు, జనవరి 10

రైతాపనశీలాను పంచశూలాలుగా మార్చి లడక్, నేఫాల్, నిక్కింభూటాన్, నేపాలపై ప్రయోగింపదలుస్తున్నదనిఢక్, నేపాలోదురాక్రమణకు దిగి దని కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి నిన్న ప్రసంగిస్తూ చమత్కరించారు.

రెవెన్యూ వసూళ్లకు అచ్చు రసీదులు

రైతులకు ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశం

హైద్రాబాద్, జనవరి10

అదనపు భూమిశిస్తుతోసహా అన్ని రెవెన్యూ వసూళ్ళకు అచ్చువేయబడిన రసీదుల ఇవ్వడానికి ప్రభుత్వంనిర్ణయించిందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. ఇట్టి అచ్చురసీదుల వల్ల రైతులు భూస్వాముల ప్రయోజనాలు రక్షింపబడగలవని ఏమైనా వసూళ్ళలో పొరపాట్లు జరిగినా అవి సర్దుబాటు చేయడానికి వీలుటుందనీ తెలిపారు వీరు. అచ్చు వేయబడిన రసీదు పుస్తకాలు అన్ని జిల్లాలకు పంపబడినవని ఆంధ్ర ప్రాంతములో వలె తెలంగాణాలో భూముల రిజిస్ట్రేషను తప్పనిసరి చేయబడుతున్నదని రెవెన్యూమంత్రి వెల్లడించారు.

తెలంగాణా ప్రాంతములో భూమి శిస్తు చెల్లింపు ఆఖరు తేదీ జనవరి 22 నుండి ఫిబ్రవరి 10 వరకు పొడిగించబడిందని వీరు చెప్పారు.

బ్రహ్మపుత్రా నదిపైబ్రిడ్జి

గౌహతి, జనవరి 10

బ్రహ్మపుత్రా నదిపై రు. 11 కోట్ల ఖర్చుతో నిర్మించబడిన రైలు మరియు రోడ్డు బ్రిడ్జి ఈ నెల 16 వ తేదీ నుండి ప్రయాణికుల రాకపోకలకు తెరవబడుతుంది. గత సంవత్సరం అక్టోబర్ 31 నుండే ఈబ్రిడ్జి సరుకులరవాణాకై తెరవబడింది

ప్రధానితో ఘనా న్యాయమంత్రి సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 10

ఘనా న్యాయమంత్రి ఒఫోరి అట్టాపేటి మధ్యాహ్నము ప్రధాని నెహ్రూను కలుసుకొని దాదాపు పదిహేను నిముషాలు మాట్లాడారు. ఒఫోరిఅట్టా ప్రధానినెహ్రూకు ఘనా అధ్యక్షులు న్క్రుమాహుండి ఒకలేఖను తెచ్చారు. వీరు ప్రధానిని కలుసుకున్న తర్వాత న్యాయమంత్రి ఎ. కె సేన్‌ను గూడా కలుసుకుని మాట్లాడారు.

నేపా అభివృద్ధికి 63-64 లో 155 లక్షలు కేటాయింపు

షిల్లాంగ్, జనవరి 10

ప్రస్తుత పంచవర్షం నేపా అభివృద్ధికై 127 లక్షలు కేటాయించబడగా 1963-64 లో యీ మొత్తాన్ని 155 లక్షలకు పెంచారు.

నైనాదుగాల్ప్రమాణఫలితంగా రెండు నెలలపాటు నేపా అభివృద్ధి కార్యక్రమాలు స్తంభించిపోవడమే కాక చాలా అస్తి యితరవస్తు సామగ్రులు నష్టమైనందున యీ అధిక కేటాయింపు అవసరమైంది.

పశ్చిమ జావాలో మశూచి మరణాలు

సింగపూర్, జనవరి 10

పశ్చిమ జావాలో మశూచి పోన జొమ్మిది వేల మందిలో దాదాపు ఐదు వేలమంది మరణించారని జకార్తా రేడియో ప్రకటించింది. ఇండోనీషియా ప్రభుత్వం ఈ వ్యాధి నిరోధానికి తగు చర్యలు తీసుకుంటున్నది.

బిటిష్, బెల్జియంలకు కాంగో ప్రభుత్వ శ్రీముఖం

లియోపాల్డ్‌విల్, జనవరి 10

ఎలిజబెత్‌విల్లో మండి తమ దౌత్య ప్రతినిధుల 24గంటలలోగా పిలిపించుకోవాలని బిటిష్, బెల్జియం ప్రభుత్వాలకు కాంగో కేంద్ర ప్రభుత్వము నోటీసు ఇచ్చింది

పి. ఎస్. పి. కేంద్రకార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ జనవరి 10

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయకార్యవర్గం ఈనెల 27 నుండి ఢిల్లీలోమూడు రోజులపాటు సమావేశమవుతుంది.

ఈ సంవత్సరం అత్యద్భుత ప్రదర్శన

జాతీయ రక్షణ నిధి సహాయార్థం

సినిమా తారల ఉత్సవం

విశ్వకళా ఇంటర్నేషనల్ ఇంటర్నేషనల్ వారి సహకారముతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర రక్షణ కమిటి ఆధ్వర్యాన 1963 ఫిబ్రవరి 17వ తేదీ ఆదివారము సా॥ 6-30 గంటలకు హైద్రాబాదులోని ఫతేమైదానం స్టేడియంలో యీ ఉత్సవ కార్యక్రమము జరుగుతుంది.

దిలీప్ కుమార్	రాగిణి	మహమూద్
రాజ్ కపూర్	సాధన	జానీవాకర్
దేవానంద్	శ్యామ	డేవిడ్
రాజేంద్ర కుమార్	కల్పన	జైరాజ్
షమ్మీ కపూర్	అమిత	అన్వర్
శశి కపూర్	గీతాదత్	మారుతి

సుమన్ కళ్యాణ్‌పూర్కర్, మన్నాడే, మహేంద్ర కపూర్.

హాస్యం - పాట్యాలు - పాటలు - అనుకరణలతో వారు మీకు వినోదాన్ని అందిస్తారు.

ప్రవేశం - బాతలు (రిజర్వుడ్) రూ. 100 రూ. 25

కుర్చీ ... రూ. 10 రూ. 5

గ్యాలరీ ... రూ. 3

రిజర్వేషనులకు:ఫతేమైదానం స్టేడియంబేస్మెంట్

ఫోన్ 85995

మార్కాపురం పంచాయతి సమితిచే 10 వేలు సమర్పణ

తెలంగాణ జిల్లాలు టార్గెట్ సాధించగలవని రెవెన్యూ మంత్రి విశ్వాసం

హైదరాబాద్, జన 10

జనవరి 26 లోగా జాతీయ రక్షణ నిధికిగాను ఆంధ్ర ప్రదేశ్ నిర్ణయించుకున్న టార్గెట్ మొత్తానికి తెలంగాణ జిల్లాలు తమవాటాలు పూర్తిచేయగలవని రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఆశాభావము వెల్లడించారు.

ఇప్పటికే మెదక్, వరంగల్ జిల్లాలు తమ టార్గెటు మొత్తాలు సాధించాయి. నల్గొండ జిల్లాలో వసూళ్ళు ప్రోత్సాహకరంగా చేస్తున్నాయి మార్కాపురం పంచాయతీ సమితివారు పదివేలరూపాయల మొత్తాన్ని రక్షణ నిధికిగాను తనకు అందచేసినట్లు కూడా మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు.

విశాఖ పేకరణ కొరకు శ్రీ రామచంద్రారెడ్డి తిరిగి వరంగల్, మెదక్ జిల్లాలకు వెళ్ళనున్నారు.

బొంబాయి కార్పొరేషన్ సిమెంటు గోదాములు

సరుకుకల్తీ నిరోధానికి సీలుచేయబడిన వైనం

బొంబాయి, జన 10

సిమెంటు కల్తీని నిరోధించడానికిగాను మహారాష్ట్ర ప్రభుత్వం బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన అన్ని సిమెంటు గోదాముల్ని గతరాత్రి సీలు చేసింది. బొంబాయి సమీపాన ఒక మునిసిపల్ అనుమతి నిర్మాణంలో కల్తీ సిమెంటు వాడారన్న ఆరోపణపై ఈచర్య గైకొనబడినది.

బొంబాయి కార్పొరేషన్‌కుగల 10 గోదాముల్లోనూ 16 వేల టన్నుల సిమెంటుస్టాకు ఉన్నది.

గుంతకల్లు చర్మ పరిశ్రమ కేంద్రం

హైదరాబాద్, జనవరి10

ప్రభుత్వ చర్మ పరిశ్రమల సంస్థ బోర్డు గుంతకల్లులోని ప్రభుత్వ చర్మ పరిశ్రమ కేంద్రానికి రు.54 వేల మంజూరు చేసింది.

ఇప్పుడు దీనిలో 30 మంది పని వారలకు మూడు నెలలపై ఉద్యోగము లభిస్తుంది. ఒకసంవత్సరములోగా ఈ పరిశ్రమ నూర్గురికి ఉద్యోగాన్ని సమకూర్చగలదు.

సమగ్ర కౌలుదారీబిల్లు

హైద్రాబాద్, జనవరి 10

రాష్ట్ర శాసన సభ యొక్క వర్షాకాల బడ్జెట్ సమావేశములో సమగ్రమైన కౌలుదారీ బిల్లు ప్రవేశ పెట్టబడుతుందని తెలుస్తున్నది. ఈ బిల్లు జాయింట్ సెలక్టు కమిటీ తుది సమావేశాలు త్వరలో హైద్రాబాద్‌లో జరుగగలవు.

జార్జిఫెర్నాండెజ్ విడుదల

పాంబన్, జన 10

భారత రక్షణ నిబంధనల క్రింద నిర్బంధంలోఉంచబడిన గోవామైనింగ్ లేబర్ సంఘపు యూనియన్ కార్యదర్శి జార్జిఫెర్నాండెజ్‌ను నిన్న మధ్యాహ్నం పైలునుండి విడుదల చేశారు.

తరుణము మించిపోనీయకండి

ఆక్షన్ సేలు

18-1-1968 ఆదివారము 10 గంటలకు ఉదయము

ఇసామియాబజార్, సుల్తాన్ బజార్‌కు పశ్చిమమున కుర్బగూడలో ఎమ్. ఎల్. శాంతాబాయి బంగ్లా వద్దగల 11 మర్లీలు చిన్న చిన్న యిండ్లు విడివిడిగా వేలంలో అమ్మబడును. కాబట్టి ఈ అనుకూల సమయమును గమనించి మీరు మీ యిష్టప్రకారమైన ప్లాటులను కొనవలెనని కోరుచున్నాము.

వివరములకు:

(1) షా అండ్ కంపెనీ పబ్లిక్ ఆక్షనర్స్ సెంట్రల్ హౌస్ ప్రాపర్టీ కార్పొరేషన్ లిమిటెడ్, హిమాయత్‌నగర్, టెలిఫోన్: 85848.

లేక

(2) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అండ్ గవర్నమెంటు ఆక్షనర్సు ఈసామియాబజారు హైదరాబాద్ వారి వద్ద తెలిసికోగలరు.

"పడినంబాటినంగైదువు వడినను వాహనము వడినఁ బార్థివ ముఖ్యా పొడువఁదగదు శత్రుని నెయ్యెడల నహింస నముఁ బోల వేసుకృత ములున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

11 జనవరి 1968

శుక్ర వారము

పాకిస్తాన్ ధోరణి

—(0)—

గడచిన రెండు వారాలలో పాకిస్తాన్ అధ్యక్షునితో పాటు పాకిస్తాన్ మంత్రి మండలి సభ్యులు కొన్ని ప్రకటనలు గావించినారు; పాకిస్తాన్ పత్రికలు కొన్ని వ్యాఖ్యానాలు గావించినవి. ఈ ప్రకటనలు, యీ వ్యాఖ్యానాలు పాకిస్తాన్ విధానాలలో మార్పు యేమియును కలుగలేదని వెల్లడి జేయుచున్నవి. పాకిస్తాన్ దినదినము చైనాకు సన్నిహితమగుచున్నది. దానితో పాటు ఆదేశములో భారత దేశమువట్ల ద్వేషము పెరుగుచున్నది. భారత ప్రజలు, భారత ప్రభుత్వము యీ వాస్తవమును గుర్తించక తప్పదు. డిశంబరు నెలలో సర్దార్ స్వర్ణ సింగు నాయకత్వమున రావల్‌పిండికి వెళ్ళిన భారతరాయబారవర్గము రెండురోజులు పాకిస్తాన్ ప్రతినిధి వర్గముతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఒక సమష్టి ప్రకటన చేయబడినది. ఆప్రకటన ప్రకారము ఉభయదేశాలలో పరస్పర ద్వేషము పెంచు చర్యల నేమియును తీసికొనరాదనియు, స్నేహము వర్ధిల్లజేయు చర్యలను తీసికొనవలెననియు నిర్ణయించబడినది. కాని పాకిస్తాన్ నాయకుల ధోరణి, పత్రికలధోరణి యిందుకు వ్యతిరేకముగా నున్నది.

స్వయముగా పాకిస్తాన్ అధ్యక్షుడు చేయుచున్న ప్రకటనలు యెంత మాత్రమును తృప్తికరముగాలేవు. ఇంగ్లండు, అమెరికాలతో కలసి యేర్పాటు చేసికొన్న సైనిక కూటాల నుండి పాకిస్తాన్ వైదొలగినట్లే యని ఆయూబ్ స్పష్టీకరించినాడు. సీటోబగ్దాద్ పాక్టు మొదలైనవి పేరుకు మాత్రమే నిలచియున్నవని పాకిస్తాన్ పత్రికలు ఉద్ఘోషించుచున్నవి. భారతదేశముమీద అక్కమను వెళ్ళబోసుకొనుటకు అన్ని విధానాలను అవలంబించుట జరుగుచున్నది. భారత దేశానికి ఇంగ్లండు, అమెరికాలు ఆయుధ సహాయము గావించినందుకు పాకిస్తాన్ ఆగ్రహించి కుప్పిగంతులు వేయుచున్నది. ఈ ఆయుధ సహాయము గావించడానికి ముందు తమను సంప్రదించవలసి యుండెనని పాకిస్తాన్ ఉద్ఘాటించుచున్నది. పాకిస్తాన్ గావించుచున్న యీ హంగామా అంతయును భారత దేశముపట్లగల విద్వేషానికి నిదర్శనమైయున్నది.

సరిగా భారత రాయభార వర్గము పాకిస్తాన్‌కు వెళ్ళినరోజే చైనా- పాకిస్తాన్‌ల మధ్య సరిహద్దు ఒడంబడిక ప్రకటితమైనది. ఇందులోని వివరాలు యేమిటో మనకు తెలియరాలేదు. తర్వాత చైనా-పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్య ఒడంబడిక ప్రకటితమైనది. త్వరలోనే పాకిస్తాన్ విదేశాంగ మంత్రి చైనా వెళ్ళనున్నాడు. ఇవన్నియు భారత వ్యతిరేక చర్యలని వేరుగా చెప్పనవసరము లేదు. రోగికి పథ్యము రుచించనట్లుగా ఇంగ్లండు, అమెరికాలు చెప్పిన సలహాలు పాకిస్తాన్‌కు రుచించలేదు. చైనా-పాకిస్తాన్‌ల మధ్య దినదినము పెరుగుచున్న అపవిత్ర స్నేహము పాకిస్తాన్‌కు శ్రేయోదాయకము కాదని ఇంగ్లండు, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడాపత్రికలు స్పష్టము చేసినవి. కాని యెవరు యేమి చెప్పినప్పటికినిదానిని పాకిస్తాన్ వినుధోరణిలోలేదు. ఇందువలన కలుగుపరిణామాలను పాకిస్తాన్ యెదుర్కోవలసి రాగలదు.

అమెరికా, ఇంగ్లండుదేశాలు కొన్ని సంవత్సరాల నుండి పాకిస్తాన్‌కుఅపారమైన ఆయుధ సహాయము, ఆర్థిక సహాయము చేసినవి. ఈ సహాయమంతయును- విశేషించి ఆయుధసహాయమంతయును- కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టుటకు ఉద్దేశించబడినది. కాని పాకిస్తాన్ యీనాడుకమ్యూనిస్టుచైనాతో అపవిత్రమైన స్నేహమును పెంపొందించు కొనుట ఆశ్చర్యకరమైనసంగతి. ఇంగ్లండు, అమెరికాలు పాకిస్తాన్ ఉద్దేశాలను యిప్పటికైననుచక్కగా గుర్తించినవని చెప్పక తప్పదు. మనము కష్టకాలములో నున్నప్పుడు మనపై ఒత్తిడిని తీసుకొనివచ్చి కాశ్మీరును కబళించుటకు పాకిస్తాన్ ప్రయత్నించుచున్నది. కాని యీ ప్రయత్నాలు నెరవేరజాలవు. ఒత్తిడులకు, బెదరింపులకు భారత దేశము లొంగజాలదు. పాకిస్తాన్ అధినేతలు యీ సత్యమును గుర్తించవలసి యుండును.

సోవియట్ యూనియన్‌కు 5 లక్షల జతల పాదరక్షలు

ప్రభుత్వ వ్యాపార సంస్థచే 1963లో ఎగుమతి

న్యూఢిల్లీ, జనవరి 10

ప్రభుత్వ వ్యాపార సంస్థ 1963లో దాదాపు రు. 1.25 కోట్ల విలువయిన పాదరక్షలను సోవియట్ యూనియనుకు ఎగుమతి చేస్తుంది. ఈ సంస్థకు చెందిన ఒకఉద్యోగి యీమధ్య మాస్కోకు వెళ్ళి యీ ఒప్పందము కుదుర్చుకువచ్చారు 1956-57 లో రు. 21లక్షల విలువచేసే 1.05 లక్షల జతలపాదరక్షలు 1962లో 8.10లక్షల జతల పాదరక్షలూ సోవియట్ యూనియనుకు భారతదేశమునుంచి ఎగుమతి అయ్యాయి.

భారతదేశమునుంచి పాదరక్షలు కరీదుచేసేందుకు తూర్పుజర్మనీకూడా సముఖతను వ్యక్తపరిచింది.

దాదాపు రు 17.5లక్షల విలువైన చేతయారీ వస్తువులవు సోవియట్ యూనియనుకు ఎగుమతి చేసేందుకు మరో ఒప్పందము కుదిరింది. ఈ ఒప్పందముక్రింద ఎగుమతి అయ్యే సరుకులలో స్త్రీలువాడే అందచందాల పాదరక్షలు కూడా వున్నాయి. వీటిని సోవియట్ యూనియన్ ఖరీదు చేయడము యిదే ప్రథమము.

80లక్షల మీటర్ల మూలవస్త్రాలను సోవియట్ యూనియనుకూ, 24 లక్షల మీటర్లు వస్త్రాలను తూర్పుజర్మనీకి ఎగుమతిచేసే విషయాలు సంప్రదింపులు పూర్తి అయ్యాయి. మరో 2 లక్షల మీటర్ల మూలవస్త్రాలను కూడా సోవియట్ యూనియనుకు ఎగుమతి చేసేందుకు సంప్రదింపులు సాగుతున్నాయి.

ఉపాధ్యాయుల రిక్రూటింగు

కూడదని అభ్యర్థన

మహబూబ్‌నగర్, జనవరి 10

వర్తమానసంవత్సరములో నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టుటకై నియమింపబడిన ఉపాధ్యాయులను రిక్రూటిచేస్తూ ప్రభుత్వము చేసిన ఉత్తర్వు ఉపసంహరించుతో బడవలెనని ఈమధ్య రెండు రోజులపాటు సమావేశమైన మహబూబ్‌నగరము జిల్లా పరిషత్తు పర్యవసాన సమావేశము కోరినది. ఈ సందర్భముగా ఒక తీర్మానాన్ని శ్రీ వి. పి. రాఘవాచారి ఎం. ఎల్. సి. ప్రవేశపెట్టగా అది ఏకగ్రీవముగా ఆమోదింపబడింది. ఉపాధ్యాయుల తొలగింపువల్ల నిరుద్యోగం ప్రబలడముతోపాటు వందలాది పిల్లలకు బోధనా సౌకర్యము లేకుండాపోతుందని ఈ తీర్మానములో తెలుపబడింది.

రాష్ట్రాలన్నిటికన్న ఎక్కువ బంగారం ఇచ్చిన రాజస్థాన్

తన తొలి పర్యటనలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ప్రశంస

జైపూర్, జన 10

భారత ప్రభుత్వ తటస్థనీతి కాలపరీక్షకు నిలిచిందనీ అతటస్థనీతి భారదేశానికేకాక యావత్తు ప్రపంచానికే సహాయకారిగా ఉందనీ నిన్న ఒకబహిరంగసభలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాలు ప్రకటించారు.

రాజస్థానుకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య తొలిసారిగా వచ్చారు.

భారత ప్రభుత్వ తటస్థనీతి సరైనదికాదనుకొనే వారు ఘోరమయిన తప్పిదం చేస్తున్నట్లేనని శ్రీసంజీవయ్య హెచ్చరించారు.

చైనా దండయాత్రను గురించి ప్రస్తావించి శ్రీ సంజీవయ్య ప్రజలు చూపిన ఉత్సాహం, దృఢనిర్ణయాలను బట్టిచూస్తే ప్రపంచంలో ఏ దేశమూ ఇండియాను వశపరుచుకోజాలదని పృష్టపడుతుందన్నారు. యుద్ధం ఒక్క రణరంగంలోనే జరుగదు. పాలాల్లో గనుల్లో కార్ఖానాల్లో కూడా యుద్ధ కృషి సాగాల్సిందే. అంటే నిరంతర శ్రమకోర్చి అధికోత్పత్తి సాగించడం ప్రతివారి కర్తవ్యమని శ్రీ సంజీవయ్య అన్నారు.

శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఇటీవలగా నేఫా అగ్రస్థావరాలను లడఖ్ ప్రాంతాలమధ్యచూసి వచ్చారు. ఆయన అక్కడి తన అనుభవాలను సైనికుల ధైర్యస్థయిర్యాలను విపులముగా యీబహిరంగసభలో పేర్కొన్నారు.

జాతీయ రక్షణనిధికి రాష్ట్రాలన్నింటికన్నా అధికంగా బంగారాన్ని సమర్పించినందుకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య రాజస్థాన్‌ను అభినందించారు.

రాజస్థానుఇప్పటికి ప్రధానిచెర్రూ బరువుకు సరితూగే బంగారం ఇచ్చింది ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ బరువుకు సరితూగే బంగారంకూడా యిచ్చింది. ఇంకా మరికొందరు జాతీయ నాయకుల్ని బంగారముతో తూచి ఆ బంగారాన్ని రక్షణ నిధికి యివ్వనిశ్చయించింది.

ఈ బహిరంగ సభలో రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హరదేవజోషి, లాహోరీయా నవాబు కూడా ప్రసంగించారు.

రాజస్థాన్ యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో కూడా మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య ఎన్.సి.సి.లో చేరి దేశరక్షణకు సైనికశిక్షణపొందాల్సిందిగా విజ్ఞప్తిచేశారు.

పైన్‌గంగ వంతెన

మంత్రికి ఆదిలాబాద్ మున్సిపల్ అధ్యక్షుని మెమోరాండం

ఆదిలాబాద్, జన 10

ఆదిలాబాద్ సమీపాన పైన్‌గంగ వంతెన తక్షణ నిర్మాణావశ్యకతను మాన్లా చెరువు సత్వర మరమ్మతుల అవసరాన్ని గురించి ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ మసూద్‌ఖుర్షీద్ రాష్ట్ర భవనాలు నిర్మాణాల మంత్రి శ్రీ మహమ్మదలీఖాన్‌కు తెలియజేశారు.

మీరహమ్మదలీఖాన్ పి. డబ్ల్యు. డి. అధికారులతో కలిసి పైన్ గంగా వంతెనను, మాన్లా రిజర్వాయరును పరిశీలించారు.

బ్రిగేడియర్ హోషియార్ సింగ్ భౌతికావశేషాలు

పుటాంగ్ గ్రామంలో సర్వ లాంఛనాలతో అంత్యక్రియలు

తేజ్‌పూర్, జన 10

తేజ్‌పూర్‌కు ఆగ్నేయంగా 70 మైళ్ళ దూరాన పుటాంగ్ వద్ద బ్రిగేడియర్ హోషియార్ సింగ్ భౌతికావశేషాలకు సర్వ లాంఛనలతో నిన్న అంత్యక్రియలు జరిపబడ్డాయి.

చైనా బ్రిగేడియర్ హోషియార్ సింగ్ భౌతికావశేషాన్ని అడవుల్లో పాతిపెట్టారు. అక్కడినుండి అవశేషాన్ని తేజపూర్‌కుతెచ్చి పుటాంగ్‌కు పంపి అక్కడ పూర్తి హిందూ సంప్రదాయం ప్రకారము సైనిక గౌరవాలతోదహనసంస్కారము జరుపబడింది. బ్రిగేడియర్ పెద్ద కుమారుడు రాజేంద్రసింగ్ (16) చితికి నిప్పంటించాడు. పుటాంగ్‌లోని వందమంది గ్రామస్తులు కూడా హాజరైనారు.

బ్రిగేడియర్ పనిచేసిన రాజపుటానా రైఫిల్స్‌కు చెందిన ఒక పండిట్ అంత్యక్రియలు జరిపించాడు. రక్షణ మంత్రి తరపున, సర్వసేనాని తరపున, తూర్పు కమాండ్ సైన్యాధికారి తరపున, కోర్ కమాండర్, రాజపుటానా రైఫిల్స్ దళాల తరపున పుష్పమాలలుంచబడ్డాయి.

1916 లో జన్మించిన హోషియార్ సింగ్ సైన్యంలో సిపాయిగా చేరి క్రమంగా బ్రిగేడియర్ అయ్యారు.

వివేకవర్ధనీ విద్యా సంస్థ ద్వారా ఇప్పటికి 23 వేలకుపైగా రక్షణనిధి

హైద్రాబాద్, జన 10

వివేకవర్ధనీ విద్యా సంస్థ నిర్వహణలోనున్న వివిధ విద్యా సంస్థలద్వారా జాతీయ రక్షణనిధికి యిప్పటికి రు. 23095.58 లు పోగుచేసి ఇవ్వబడింది.

ఇదిగాక కన్యా పాఠశాలకు చెందిన విద్యార్థిని కుమారి శోభా ముకపాల్కర్ ఒక బంగారు ఉంగరాన్ని ఇచ్చింది. డా॥ దవారే ప్రాథమిక పాఠశాల విద్యార్థిని కుమారి జోషి గాయత్రి మరో ఉంగరం ఇచ్చింది. ప్రావిడెంట్ ఫండ్ మొత్తాలనుండి రక్షణ నిధికై రు. 9 వేలు పెట్టుబడి పెట్టడానికి వివేకవర్ధనీ కాలేజీ నిర్ణయించింది, అవాంతర పరిస్థితి తొలిగేవరకూ ప్రతి నెలా కొంత మొత్తాన్ని రక్షణనిధికి పంపాలని వివేకవర్ధనీ విద్యా సంస్థవారు అంగీకరించారు.

అత్కూరు సమితినుండి 16 వేలు

జాతీయ రక్షణనిధికి మొదటిసారిగా అత్కూరు సమితి గ్రామస్థులు మొత్తం రు. 16469 లను ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి అందజేశారు. ఇంతకుముందు అందజేసిన వాటితో కలిపి అత్కూరు సమితి విరాళాల మొత్తము రు. 19801 అయింది.

చికిత్సకోసం వచ్చిన రోగి మృతి

డాక్టర్ పరిశీలనకు ఛాన్స్ రాకుండానే

హైద్రాబాద్, జన 10

నిన్న ఉస్మానియా ఆసుపత్రికి చికిత్సకై వచ్చిన ఒక యువకుడు తన ఛాన్స్‌వచ్చి డాక్టర్ తనను పరిశీలనకు పిలిచేలోగానే చనిపోయాడు!

ఆకడు తన్నోటేను చీటీ తీసుకొని తన ఛాన్స్‌కోసం బెంచిమీద కూర్చున్నాడు. అతనిపేరు మహ్మద్ షోలానా అనీ వయస్సు 35 అనీ ఆ చీటీనిబట్టి తెలుస్తున్నది అలా ఆ బెంచిమీదనే చనిపోయాడు.

పోలీసులు పంచనామా జరిపి శవాన్ని పోస్టుమార్టానికు పంపారు.

శ్రీ పి. కె. రాయ్

బొంబాయి, జన 10

ఎయిర్ ఇండియా ప్రయోగశాల యాజమాన్య సంస్థ కెమికల్ అండ్ కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీ కె. సి. జైన్ స్థానే జనవరి 1 నుండి డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ పి. కె. రాయ్ నియమించబడ్డారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం

న్యూఢిల్లీ, జనవరి 10

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం జనవరి 17న కాక జనవరి 15ననే సమావేశం కానున్నట్లు తెలుపబడింది.

దిరాంగ్‌జాంగ్ ఆసుపత్రి లూటీ

నేఫాలో చైనా ముష్కరుల హింసాకాండ వివరాలు

తేజ్‌పూర్, జన 10

నేఫాలో కామెంగ్ డివిజనులో లోండిలా, దిరాంగ్‌జాంగ్‌ల మధ్య గ్రామాలలో దెల్లాచెదురుగావడివున్న స్థానిక ఆదివాసుల మృతకళేబరాలు చైనా ముష్కరుల క్రూరహింసాకాండను ప్రతిబింబిస్తున్నాయనీ, అక్కడి దృశ్యాలు హృదయ విదారకముగా వున్నాయనీ ఎక్స్‌ప్రెస్ న్యూస్ సర్వీసు విలేఖరి యు.ఆర్. వేగిర్ దిరాంగ్‌జాంగ్ నుంచి పంపిన వార్తలలో తెలియజేశారు.

దిరాంగ్‌జాంగ్‌లో పత్రికా విలేఖరుల బృందము పర్యటించినప్పుడు, చైనీయులతో సహకరించనందుకు వారు తమ ప్రాణాలను పోగొట్టుకోవలసివచ్చిందని అక్కడి ప్రజలు చెప్పారు.

మీజో జాతి ప్రజల ఆజాపానాన్ని కనుక్కునేందుకు చైనీయులు తీవ్ర ప్రయత్నము చేశారు. కాని వారి ప్రయత్నాలు విఫలమవడముతో, లోండిలాకు అగ్నేయ మూలలో దాదాపు ఎనిమిది మైళ్ళదూరములో వున్న ఒక గ్రామాన్ని తగులబెట్టారు. చాలామంది ఆదివాసులు అడవులలో తలదాచుకోవలసి వచ్చింది.

స్థానిక ప్రజలకు లెదిరింపు

"ఈప్రాంతాలు మావే అని భారత ప్రభుత్వము ఒప్పుకుంటేనేతప్ప మేం మళ్ళీ యిక్కడకు వస్తాం, జాగ్రత్త" అని చైనీయులు తాము ఉపసంహరించుకుంటున్న ప్రాంతాల ప్రజలను బెదిరించారు

వారు వ్యంగ్యధోరణిలో దిరాంగ్‌జాంగ్ అనుపత్రిలో "భారత-చైనాల శాశ్వతమైత్రి"ని ప్రబోధించే ఒకపెద్ద బోర్డును కట్టారు. అయితే, ఆ అనుపత్రిని దుర్మార్గమణిదారులు పూర్తిగా లూటీచేశారు. స్థానిక ప్రజల ఆహార పదార్థాలనూ, వెకుగదాన్నీ కూడా వారు దోచుకుపోయారు.

పెకింగులో జాతీయ అల్పసంఖ్యాక వర్గాల రక్షణ సంస్థలో తర్ఫీదుపొందిన దుష్ప్రచార రంగము నాయకులు రాత్రివేళలో యీ గ్రామాలకువచ్చి, అమాయక ప్రజలను భయపెట్టారు. ఆ ప్రాంతాలలో పాంపాలన తిరిగి ఏర్పడడముతో ప్రజలలో తిరిగి విశ్వాసము ఏర్పడింది.

కామెంగ్ డివిజన్‌లో ముఖ్యమైన జాతి అయిన మోంపాల మతాచారాలనూ, ధార్మిక భావాలనూ కూడా చైనీయులు సరుకు చేయలేదు. చైనీయులు ఆక్కడ తిష్టవేసిన సమయములో, దిరాంగ్‌లో మోంపాల ప్రధాన విహారమైన 110 ఏళ్ళచరిత్రగల నాటి గోంపాను వారు సైనిక స్థావరముగా మార్చివేశారు. ఆ విహారము చుట్టుప్రక్కల ఇళ్ళను సైనికోద్యోగుల నివాస గృహాలు చేశారు.

నేఫాలో పొరపాటున వున్నస్థావితమైన ప్రతిపోటా స్థానికప్రజలు భారతీయాధికారులకు ఘనమైన హార్దిక స్వాగతమిచ్చారని తేజ్‌పూర్ నుంచి "హిందూ" పత్రిక ప్రత్యేక విలేఖరి వ్రాశారు.

చైనీయులు ఆయా ప్రాంతాల నుంచి వెనక్కు వెళ్ళిపోతూ చేతికందిన ప్రతి అమూల్యమైనవస్తువునూ తమ వెంట తీసుకుపోయారనీ, లోండిలాలోనివలెనే తమవాలన్నిటినీ లూటీచేశారనీ దిరాంగ్‌జాంగ్ నుంచి వచ్చిన తొలివార్తలవల్ల తెలుస్తోందని ఆ విలేఖరి వ్రాశారు.

లడఖ్‌లో మన సైనికుల ధైర్యపరాక్రమాలు

లటీవల లడఖ్‌లోని యుద్ధరంగాలను సందర్శించివచ్చిన ఒక భారతీయ సైనిక పరిశీలకుడు పరాక్రమవంతులయిన మన జవాన్లూ, ఆఫీసర్లూ బలిష్ఠమైన శత్రుసేనా వాహినులనూ, వారివ్యూహాలనూ, జిత్తులనూ ప్రతిఘటిస్తూ ఏవిధంగా పోరుసలిపింది వర్ణించారు.

మేజర్ సహిజాన్ సింగ్ నాయకత్వాన జవానుల దళం ఒకటి ఒక కొండకొమ్ముపై స్థావరం ఏర్పరచుకుని చుషూల్ వద్ద ఒక కీలకమైన రోడ్డును కాపలాకాస్తోంది. అప్పుడు చైనీయులు రోడ్డును స్వాధీనపరచుకోవడముతోనే చుషూల్ విమానాశ్రయంచుట్టూ దండయాత్రలు ప్రారంభించారు. నవంబరు 18 వ తేదీ ఉదయం చైనీయులు ఇరుపార్శ్వాలవున్న రెండు పటాలాలపై ఏకకాలంలో దాడి సాగించారు. వారు మొదట చేసిన దాడిని రెండు వైపుల నుంచి తిప్పికొట్టడము జరిగింది. చైనీయులు తమను కలిగిన నష్టాలకు లెక్కచేయకుండా మళ్ళీ దాడి సాగించారు. మొదట ఎడమవైపు పటాలంవున్న ప్రాంతంలో పోరు భీకరంగా సాగింది. చైనీయుల వత్తిడి ఏమాత్రం తగ్గలేదు. ఎడమవైపున జమేదార్ సూర్తా శత్రుమూకలను కాల్పులతో నుగ్గుచేసి చైనీయులతో అతి చేరువలో ధైర్యముగా పోరు సాగించి చివరకు పోరాటములో అసువులర్పించారు.

అప్పటికే మనపటాలం కుడిపార్శ్వములో పాకిస్తానీ చైనీయులు దిగారు, మరుపాకులలోనూ వారు వెనుక నుంచి కుడివైపుగా దాపిచేసి మన కేంద్రాన్ని యుద్ధమించు ధ్వంసము చేశారు. కాని వారికి హెచ్చు ప్రాణనష్టము కలిగింది. ఆ ఘోర యుద్ధములో మేజర్ సహిజాన్ సింగ్‌కు సురక్షితపాకి కాల్పులవల్ల చావుదెబ్బ తగిలింది. ఇద్దరు సైనికులు తక్షణమే ఆయన రక్షణకు వచ్చారు. ఒక నల్లా ద్వారా ఆయనను సురక్షిత ప్రాంతానికి చేరవేయ ప్రారంభించారు. కాని వీరు వెడుతున్న మార్గములో మరుపాకులతో కాల్పులు జరుగుతున్నాయి. తాము ఎలాగూ గాయాలతో మరణించనున్నానని తెలిసి మేజర్ సహిజాన్ సింగ్ తనను వదిలి వెళ్ళవలసిందని ఆ యిద్దరు సైనికులమా ఆజ్ఞాపించాడు.

నీతినియమాలులేని శత్రువునూ, ఘోరమైన, అనుకూల వాతావరణాన్ని ఎదుర్కొంటూ మన సైనికులంతా ఉమ్మడిగా ప్రదర్శించిన ధైర్యసాహసాలు అత్యంత ప్రశంసనీయమైనవి. వెనక్కుతగ్గాలన్న భావంలేకుండా వారు శౌర్యముతో పోరాడారు. సజీవముగా వెనక్కు తిరిగి వచ్చిన వారిలో ఒకరైన లాన్స్ నాయక్ రామచంద్ర ఆ పోరాటాన్ని విపులముగా వర్ణించారు. ఆయన మేజర్ సహిజాన్ సింగ్ వెంట వున్నారు. ఆ మేజర్ ఎలాగూ బ్రతికివుండే వాడుకాదని రామచంద్ర చెప్పారు. చాలామంది సైనికులకు ఏగతి పట్టిందో తెలియదు. బహుశా వారంతా దేశములోనుము పోరాడుతూ వీరస్వర్గమలంకరించి వుంటారు. ఒకవేళ వారు యుద్ధఖైదీలుగా పట్టుబడి, బ్రతికివున్నా, వారి శౌర్యపరాక్రమాలు కొత్తరకం సైనికులకు ఉత్తేజము కలిగిస్తూనే వుంటాయి.

ఢిల్లీ చర్చలు ఫలిస్తాయని ఆశాభావం

ఘానా ప్రతినిధిగా వచ్చిన ఒఫోరి అట్టా ప్రకటన

న్యూఢిల్లీ, జన 10

చైనా-భారత సరిహద్దు వివాదం శాంతియుత పరిష్కారానికై కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను గురించి సిరిమావో బండారునాయకేతోపాటు ప్రధాని శ్రీ నెహ్రూకు కలిసి చర్చించడానికి నేడిక్కడికి చేరిన ఘానా న్యాయశాఖ మంత్రి లోస్టీ ఆసాంట్ ఒఫోరిఅట్టా యీ చర్చల ఫలితాంశాలపట్ల ఆశాభావం వెల్లడించాడు.

నేడాతనిని పాలం విమానాశ్రయంలో విలేఖరులు కలిశారు.

ఇండియా-చైనాలమధ్య మైత్రిని తద్వారా ఆసియా పసిఫికతమ శాంతిస్తున్న కొలంబో రాజ్యాలవారు సరిహద్దు వివాదం శాంతియుత పరిష్కారానికై చైనా ఇండియా ప్రధానుల సంప్రదింపులనేర్పాటు చేయించడానికి చేస్తున్న కృషిలో పాల్గొనాలని ఘానా ప్రతినిధివర్గ సభ్యుడుగా అట్టా నేడు ఢిల్లీ చేరాడు.

కొలంబో సమావేశములో తప్పెవరిదో కొలంబో రాజ్యాలు తేల్చదలచలేదు. ఉభయ ప్రధానులూ కలిసి తమ సమస్యను తామే పరిష్కరించుకొనే వాతావరణము కల్పించాలని ఆ రాజ్యాలు నిర్ణయించాయి.

ఢిల్లీనుండి తాను చైనా ప్రధాని ప్రత్యేకాహ్వానంపై సుహృద్భావ పర్యటనగా పెకింగ్ వెళ్లనున్నట్లు కూడా ఒక ప్రశ్నకు అట్టా జవాబిచ్చాడు.

విమానాశ్రయములో ఒఫోరి అట్టాకు కేంద్ర వ్యాయ మంత్రి శ్రీ ఎ. కె. సేన్, విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, ఆఫ్రికా వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి శ్రీ రాజేశ్వర దయాల్, చీఫ్ ఆఫ్ ప్రొటోకాల్ శ్రీ ఎస్. కె. నెహర్జీ, విదేశాంగశాఖ చైనా విభాగము డైరెక్టరు శ్రీ ఎన్. బి. మీనన్ స్వాగతమిచ్చారు. ఒఫోరి అట్టా వెంట ఘానా ఉప విదేశాంగ మంత్రి వుప్లాంపు కూడా వచ్చారు.

నేడే సా॥ 2-00 గంటలకు విడుదల

శాంతి నివాసం

కా॥ నాగేశ్వరరావు, శాంతారావు, రమణారెడ్డి, దేవిక, రాజసులోచన,

కమల్ టాకీస్

(హైద్రాబాద్)

ఆటలు: 2-00, 7-30, 10-45

నేడు మధ్యాహ్నం 1-30 కు విడుదల

విజయావారి:

జగదేకవీరుని కథ

(తెలుగు)

దర్శకత్వం: కె. వి. రెడ్డి. సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు

కా॥ ఎస్. టి. రామారావు. రేలంగి, రాజనాల, విశ్వనాథం, వి. నరోజాదేవి, కమలాకుమారి, గిరిజ, కన్నాంబ.

జగత్ టాకీస్-సైదాబాద్ (హైద్రాబాద్)

ఆటలు: 1-30, 7-30, 10-45.

12 వ సంయుక్త వారం

పద్మిని పిక్చర్స్ (మద్రాస్) సమర్పించు:

దిల్ తేరా దీవాన

సంగీతం:- శంకర్ జైకిషన్.

కా॥ పద్మిణీపూర్, మాలాసిన్హా, మహమూద్, ఓంప్రకాష్.

జమ్ ఖుద్ & అలంకార్

(ఏర్‌గండిపేట్) హైద్రాబాద్ నిజాంబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 7-35, 10-45.

ప్రేక్షకుల కోర్కెపై తిరిగి నేటినుండి 4 రోజులు మాత్రమే ప్రదర్శించబడును.

బసంత్ టాకీస్ - హైద్రాబాద్

ప్రతిర

ఉత్తర సరిహద్దు విషయంలో ప్రమత్తతకు తావులేదు

మెళకువతో వ్యవహరించడం భారత జాతి కర్తవ్యం

భారత దేశంలో ఎక్కడ చూచినా యీ నాడు అనిశ్చిత పరిస్థితే కాన వస్తున్నది. కొత్త సవత్సరంలో చైనా వారు తిరిగి దాడి ప్రారంభిస్తారా అన్న ప్రశ్నే అందరి నోటా వినవస్తున్నది.

సింహళ ప్రధాన మంత్రిణి ముందు పెకింగ్ యాత్ర తర్వాత ఢిల్లీయాత్ర ముగిస్తే తప్ప ఆ ప్రశ్నకు యిద మిద్ధమైన సమాధానం ఎవరూ చెప్పలేరు. ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య డిసెంబరు 27న రావల్ పిండిలో సంభాషణలు జరిగాయి. ఆ సంభాషణల ఫలితాల పట్ల మనమేగాక, బ్రిటన్, అమెరికాలు కూడ ఆసక్తితో వున్నాయి. కాశ్మీరు సమస్య న్యాయంగానూ, గౌరవ ప్రదంగానూ పరిష్కారం జరగడానికి ఆ సంభాషణలు జరగాలని ఆ రెండు దేశాలూ ఎంతో ఆసక్తి ప్రదర్శించాయి. న్యాయ సమ్మతంగానూ, గౌరవ ప్రదంగానూ ఉన్న మాటలు గమనించ దగ్గవి. రావల్ పిండి సంభాషణలలో వాటం వారి దేశాలు, అన్యాయంగా లొంగుబాట్లు త్యాగాలు పనికి రావన్న వైఖరి పై పదాలలో వ్యక్త పరచడం ఇరిగింది.

చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికి అమెరికా బ్రిటనులు సకాలంలో మనకు చేసిన అమూల్య సహాయానికి మనం ఎంతో ఋణపడి వున్నామన్న సంగతి మనం ఎన్నటికీ మరువజాలము. తిరిగి మనం దురాక్రమణకు గురైతే సరిపడిన పరిధిలో ఆ దేశాలు రెండూ తిరిగి మనకు సహాయం చేస్తాయా? ఏమో చెప్పజాలము.

మన భవిష్యత్తు విధానాన్ని నిర్ణయించుకోడానికి కొంత ప్రశాంతత మాత్రం మనకు యిపుడు వచ్చినదనడం కంటె ప్రస్తుత దశను గురించి ఎక్కువ

శ్రీ బి. శివరావు

చెప్పజాలము. సింహళ ప్రధానమంత్రి [illegible] ఒకటి రెండు నెలల వరకూ చైనా వారుమన మీదదాడి చేయకపోవచ్చు. భారత దేశానికి దీర్ఘకాలిక సైనిక సహాయం చేసే విషయం పరిశీలించడానికి ముందు కాశ్మీరు సమస్యను భారత పాకిస్తాన్‌లు ఏవిధంగా పరిష్కరించుకుంటాయో తెలుసుకోడానికన్న వేచి వుండవచ్చు.

నమ్మక ద్రోహం

చైనాకుసుశిక్షితులైన 20లక్షలకు పైగా సైన్యం, 8000 విమానాలు వున్నమాట సుస్పష్టం. దురాక్రమణ జారులను మన ప్రాంతంనుంచి గెంటివేయడానికి యిటీవలమనకు ఆపద్ధర్మంగా సహాయం చేసిన మిత్రదేశాల నుంచి భారీ ఎత్తు సహాయం అవసరం.

పన్నెండేళ్ళ పాటు చైనా సచ్ఛీలాన్ని భారత దేశం పూర్తిగా విశ్వసించింది, ఆ కారణం వల్లనే చైనా విధానాలను సమర్థిస్తూ వచ్చింది. ప్రతి అక్టోబరులో జరిపిన దండయాత్ర భయంకరమైన అనుభవం. దానిని మనం జీవిత పర్యంతం మరువజాలము. చైనాను యింకెన్నడూ నమ్మజాలమని శ్రీ నెహ్రూ పార్లమెంటులో చెప్పారు. మృదువైన మాటలలో ఆయన చైనాను గర్హించారు.

అప్రమత్తులమై వుండాల్సిన అవసరం

ఈ పరిస్థితులలో భారత దేశ కర్తవ్యం ఏమిటి? మన ఉత్తర సరిహద్దుల విషయంలో అప్రమత్తులమై వుండాలి, అరు తటస్థ రాజ్యాల కృషి ఫలించింది. న్యాయ మ్మతమైన మరతులకు అంగీకరించినా, ఉత్తర సరిహద్దుల విషయంలో మనకు అలసత్వం తగదు. అక్టోబరులో జరిగిన మాదిరి ఆకస్మిక దాడికి మనం సదా సంసిద్ధులమై వుండాలి.

అందువల్ల పాకిస్తాన్‌తో స్నేహపూర్వక పరిష్కారం మన రక్షణ జాగ్రత్తలకూ, భవిష్యత్ భద్రతకూ అతిముఖ్యం. అయితే ఎటువంటి పరిష్కారం? పాకిస్తాన్ కాశ్మీరును గురించే ప్రస్తావిస్తుంది. కాశ్మీరు విషయంలో కూడ లడఖ్ రక్షణకు కమ్యూనికేషన్సు మార్గం భారత దేశం చేతిలో వుండాలని అమెరికా చెపుతున్నది.

భారత దేశం దృష్ట్యా కాశ్మీరు సమస్యలో ఒక భాగం మాత్రమే చైనా సైనిక దళాలు ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోకి చొచ్చుకు వచ్చినప్పుడు అస్సాంను కబళించడానికి ప్రయత్నిస్తారాఅన్న ఆందోళనభారత దేశంలోని అబాల గోపాలాన్ని వూపి వేసింది.

జిన్నా ఆశయం ఏమిటి?

అదృష్టవశాత్తూ వారు అస్సాం వరకూ రాలేదు. మరొక దాడి అంటూ జరిగితే ఆ ప్రమాదం లేకపోదు. భవిష్యత్తులో అట్టి ఉపద్రవాన్ని ఎదుర్కోడానికి అస్సాం రక్షణను పటిష్ఠం చేయవలసి వున్నది. తూర్పు పాకిస్తాన్—పాకిస్తాన్ అంటూ అవసరసమయంలో మనతో స్నేహంగా వుండి, సహకరిస్తే అసమస్య సులభంగా పరిష్కారమౌతుంది.

పాకిస్తాన్ వాస్తవికాన్ని గుర్తిస్తే, ఉభయులకూ న్యాయసమ్మతమైన గౌరవ ప్రదమైన పరిష్కారం ఈ సంభాషణల ఫలితంగా కుదరగలదు.

1944 అక్టోబరులో జిన్నా చెప్పిన మాటలు పాకిస్తాన్ అధ్యక్షుడుగుర్తుకు తెచ్చుకోవాలి: స్వతంత్ర పాకిస్తాన్ భారత దేశంతో స్నేహంగా పుడమే గాక భారత దేశంతోలికి రావర్దు అని భవిష్యత్‌దురాక్రమణదారులను హెచ్చరించ గలను జిన్నా చెప్పుతున్నట్లే అది అసియాకు మనోశ్రేయోదాయకం.

(ఆకాశవాణి వారా ప్రసారశాఖ సౌజన్యంతో)

క్రిమి సంహారక రసాయనాలు చల్లడానికి యంత్రం

న్యూఢిల్లీ, జన 10

తేయాకు, కాఫీ, కోకో, అరటితోటల వంటి తోటలలో క్రిమి సంహారక రసాయనాలను చల్లడానికి ఉపయోగపడే యంత్రాన్ని బ్రిటన్‌లో ఒక సంస్థ తయారుచేసింది. బరువు81పౌన్లు 84 సి సి ఇంజన్ ఉంటుంది. సిపాయ్‌సంచివలె వీపుమీద వేసుకుని తీసుకువెళ్ళవచ్చు. మామూలుగా ఇట్టి యంత్రాలకు చాలానీళ్ళు అవసరమవుతవి. కానీ ఈ యంత్రానికి అవసరములేదు. 10.223 లిట్టర్లుపట్టే టాంక్ ఉంటుంది. సరయిన పద్ధతిలో రసాయనము చల్లడానికి వీలుగా సెంట్రిఫ్యుగల్ పాన్ ఉంటుంది ఇంజన్‌ను చేత్తో పని చేయించవచ్చు. కావలసిన పరిమాణంలో రసాయనం చల్లడానికి వీలైన గొట్టాలుంటవి, ఇంజన్ పెట్రోల్ ద్రావకముతో పని చేస్తుంది.

ఎగుమతుల నాణ్యం తగకుండా చూడాలి

ఎగుమతుల తనిఖీ సలహామండలిలో శ్రీ మనూభాయ్‌షా ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 10

అంతర్జాతీయ వాణిజ్య మంత్రిత్రి మనూభాయ్‌షా యీ వారంలో యిక్కడ ఎగుమతుల తనిఖీ సలహా మండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ, స్వదేశం నుంచి ఎగుమతి అయ్యే సరుకుల నాణ్యం గురించి విదేశీ కొనుగోలుదారులు సమ్మతం వ్యక్తపరిచితేనే తప్ప ఎగుమతులను పెంచుతోవడం సాధ్యం కాదనీ, ఎగుమతి చేసే సరుకులు సరియైన ప్రమాణంలో నాణ్యమైనవిగా వుండేట్టు, ఏర్పాట్లు చెయ్యడం, నాణ్యతలో వాటిని రవాణాచేసే ముందు తనిఖీ చెయ్యడం అత్యవసరమనీ నొక్కి చెప్పారు. అంతర్జాతీయ వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ డి. ఎస్. జోషి సమావేశానికి అధ్యక్షత వహించారు.

దేశమంతటా తాము ఉత్పత్తి చేసే సరుకుల నాణ్యం విషయమై వ్యవసాయ దారులు, పరిశ్రమల దారులు, వ్యాపారస్తులు శ్రద్ధతీసేట్టుచూడాలనీ, ఉత్పత్తుల నాణ్యం తగ్గకుండాను, రవాణాకు ముందు సరుకుల తనిఖీకి చేసే ఏర్పాట్లవల్ల దేశంలో యీ రకమైన శక్తిధాన్యకులు ఏర్పడగలవనీ, సరుకుల నాణ్యం విషయంలో ఇండియాకు పట్టుదల ఉండనే విషయం ప్రపంచం అంతటా తెలియగలదనీ, ఆయన స్పష్ట పరిచారు.

గత దశాబ్దంలో విదేశాలలో జపాను వాణిజ్యం అపారంగా పెరిగింది అంటే అందుకు యీ నాణ్యపు పర్యవేక్షణే ముఖ్య కారణమనీ ఇతర అభివృద్ధిచెందిన దేశాలలో వలెనే ఇండియాలో కూడా అన్ని ముఖ్యమైన ఉత్పత్తుల విషయంలోనూ నాణ్యపు పర్యవేక్షణకు, రవాణాకు ముందు తనిఖీకి ఒక దళం వాటి కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు.

జపుళి పరిశ్రమ ఉత్పత్తులన్నిటినీ ఎగుమతి చేసే ముందు ఇప్పుడు తనిఖీ చేయడం జరుగుతోందనీ, యీ జనవరి 1 నుంచీ సుగంధ ద్రవ్యాల విషయంలో కూడా నాణ్యపు పర్యవేక్షణ ప్రవేశపెట్టబడిందనీ అన్నారు.

ఈ నాణ్యపు పర్యవేక్షణ కార్యక్రమాన్ని అమలు జరపడంలో ఏమైనా ఫిర్యాదులు వస్తే ఎగుమతుల తనిఖీ సలహా మండలి వాటిని తగు విధంగా పరిశీలించాలని నాణ్యపు పర్యవేక్షణ ఎగుమతికి ముందు సరుకుల తనిఖీ, జరిగేందుకు విస్తృతమైతన ఏర్పాట్లు చెయ్యాలని యీ మండలి యిందు నిమిత్తం అధికార, అనధికార వాణిజ్య సంస్థల సహకారంతో ఒక దీర్ఘకాలికమైన విస్తృత కార్యక్రమాన్ని అమలుజరపాలని శ్రీమనూభాయ్‌షా అన్నారు.

ఎగుమతుల నాణ్యం సరియైన ప్రమాణంలో వుండేట్టు చూడడమేగాకుండా వాటి ధరలు నిలకడగా వుండేట్టు చూడడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనీ, యిందుకుగాను ప్రభుత్వం అనేక పథకాలు ప్రారంభించినదనీ శ్రీ షా చెప్పారు.

ఉత్పత్తి దశలోనే నాణ్యం పర్యవేక్షణకు తగిన ఏర్పాట్లు చేసేటట్టయితే ఎగుమతికి ముందు సరుకులను తనిఖీ చేసే కార్యక్రమం సులువుగానిర్వహించడానికి వీలవుతుందనీ, సరుకుల నాణ్యాన్ని పరీక్షించి వాటి మీద గుర్తులు వేయడంతోసం లేబరేటరీలు, పరీక్షా కేంద్రాలు మొదలైనవి నెలకొల్పడంలో ప్రభుత్వాలకు, వ్యాపారస్తులకు తోడ్పడవలసినదిగా ఆయన శాస్త్రీయ సాంకేతికాది సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

ప్రధానమైన సరుకుల విషయంలో నాణ్యపు పర్యవేక్షణ, రవాణాకు ముందు తనిఖీ, ఎలా సాగించాలో మండలికి సలహా యిచ్చేందుకు గాను వ్యాపారస్తులు ఉత్పత్తి దారులు నిపుణులలో కూడిన చిన్నచిన్న ప్రత్యేక సలహా సంఘాలను ఏర్పాటు చేసే విషయంకూడా మండలి పరిశీలించాలని శ్రీ షా సూచించారు.

తుపాకి కాల్పుల అభ్యాసం

హైదరాబాద్, జనవరి 10

హైదరాబాదు జిల్లా మేడ్చల్ తాలూకాలోని పామీర్‌పేట రేంజిలో భారత సైన్యానికి చెందిన ఒక రెజిమెంటు, 1963 జనవరి 11,23, 24వ. తేదీలలో ఉదయం 8-30 గంటలు-సాయంత్రం 4.30 గంటలమధ్య తుపాకీకాల్పుల అభ్యాసం జరుపుతుంది, ఈ సందర్భంగా ఏగ్రామాన్ని ఖాళీచేయనవసరం లేదు, కాల్పుల అభ్యాసంజరుగునసమయంలో మనుషులు కానీ పశువులుకానీ ప్రమాదం ప్రాంతంలో ఉండకూడదు లేదా ప్రవేశించకూడదు. రేంజిలలో సైనికాధికార్లు ఉపయోగించిన వస్తువులను వేటినీ ఎవ్వరూ ముట్టకూడదు. పేలని తూటాలుకనిపిస్తే ఎవ్వరూ వాటిని తాకకూడదు. అంతేగాక వాటివద్దకు కూడా వెళ్ళకూడదు. ఇలాంటి తూటాలు కనిపించినట్లయితే తక్షణమే ఆనంగతి గ్రామాధికార్లకు తెలియజేయాలి. అప్పుడువారావిషయాన్ని ఆయాపోలీసు స్టేషన్లకు తెలుపుతారు.

కాల్పుల అభ్యాసంమూలముగా ఎవరైనా వ్యక్తులుకానీ, ఆస్తులకు కానీ, ఏమైనా నష్టం సంభవిస్తే నష్ట పరిహారం కొరకు నష్టం జరిగిన వారం రోజులలోపుగా సైన్యాధికార్ల వెంట ఉండడానికి సంబంధించిన రెవెన్యూఅధికారికి దరఖాస్తులు దాఖలు చేయాలి. తరువాత వచ్చే దరఖాస్తులు పరిశీలించబడవు.

సరిహద్దు రేఖపై దిగువగ్రామాలున్నాయి:-

బొమ్మిరపేట, పొన్నాల్, గండిసరసంపల్లి, అంకిరెడ్డిపల్లి, ఉప్పరగల్లు, పామీర్ పేట, బాలాగూడ,అప్పసపల్లి కేశవాపూర్, ఉడ్డెమర్రి, కేసర, తిమ్మాయ్‌పల్లి, ధర్మారం, అంతాయ్‌పల్లి.

ప్రమాదప్రాంతంలోనికి వచ్చే సరిహద్దు రేఖపైగల గ్రామాల మోటబావులవద్ద పనులు ఆపివేయబడతాయి.

నిజామాబాద్‌లో కమలాలక్ష్మణ్ నృత్య ప్రదర్శనం

రక్షణనిధి నిమిత్తం యీనెల 16 న ఏర్పాటు

నిజామాబాద్, జనవరి 10

నిజామాబాదు జిల్లాపరిషత్తు నేడు ఇక్కడ సమావేశమై గ్రామీణ వలంటీర్ దళాలనిర్మాణంలోని వివిధఅంశాలను గురించి చర్చించారు. ఈదళాల నిర్మాణ పథకం వివరంగా సభ్యులకు వినిపించబడింది.

ఈపథకం నిర్వహణలోని సాధక బాధకాలు చర్చకురాగ,జిల్లాకలెక్టరు శ్రీ కె. వి. నటరాజన్ సందేహాలను తీర్చారు. ఈనెల 28 వ తేదీన రిపబ్లిక్ దినోత్సవంనాడు యేర్పాటుచేయనున్న గ్రామీణ వలంటీర్ దళములో స్వేచ్ఛతో వచ్చిన 18-50 సంవత్సరాల మధ్య వయస్సుగల స్త్రీ పురుషులను చేర్చుకుంటారు. గ్రామీణ వాలంటీరు దళం నిర్వహణ, డిఫెన్స్ లేబర్ బ్యాంకుల స్థాపనకు సంబంధించిన వివరాలమ కలెక్టరుగారు సభ్యులకు అందచేశారు. ఉత్పత్తి, ప్రచారం గ్రామరక్షణకు సంబంధించి ఏ పనులనైనా చేయడానికి ఈదళ సభ్యులుసిద్ధంగాఉండాలి ప్రారంభంలోవీరికి కొద్దివారాలపాటు వ్యాయమ శిక్షణను ఇస్తారు. తరువాత వారానికి ఒకసారి ఈశిక్షణను ఆయా దళాలకుచెందిన దళాధిపతులు ఇస్తారు. ఈకార్యక్రమము అమలు జరిపేటందుకు జిల్లా స్థాయిలో నేడు ఇక్కడ సమావేశం జరిగింది. దీనికరు వాత్మపంచాయితి సమితులు, పౌరరక్షణ కమిటీల ప్రత్యేక సమావేశాలు ఈనెల 11 వ తేదీన జరుగుతవి. సర్పంచుల ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 వ తేదీన యేర్పాటు చేయుటకు నిర్ణయించారు. దళాధిపతుల ఎన్నిక ఈనెల 17వ తేదీన జరుగుతుంది.గ్రామసేవకుల సర్కిల్ స్థాయిలో ఒక అత్యవసర కమిటీని యేర్పాటుచేయుటకై ఆదేరోజున పంచాయితి సమితులు సమావేశమౌతాయి. ఎన్నికైన దళాధిపతులకు ఈ నెల 19 వ తేదీనుండి 24 వరకు శిక్షణనిస్తారనీ, గ్రామ వాలంటీర్ దళండిఫెన్స్ లేబర్ బ్యాంకుల స్థాపనకార్యక్రమాలకు రిపబ్లిక్ దినోత్సవంనాడు జిల్లా అంతటా గ్రామసభల సమావేశాలతో జరిపించుటకు నిర్ణయంతీసుకోనైనది. గ్రామ వలంటీర్ దళాలకు ఈనెల 27 వ తేదీ నుండి శిక్షణ ఇవ్వడం ప్రారంభమవుతుందని కలెక్టరుగారు తెలిపారు.

జిల్లాలో ఈనెలలో రాష్ట్రపర్యటనను పురస్కరించుకొని కనీసము 2 లక్షల రూపాయలను రక్షణనిధికిగాను సేకరించాలని కలెక్టరుగారు కోరగా పంచాయితి సమితుల అధ్యక్షులందరు ప్రతి సమితినుండి కనీసము 20 వేల రొక్కాన్ని గవర్నరుగారికి సమర్పించుటకు అమితోత్సాహముతో అంగీకరించారు. గవర్నరు పర్యటనను పురస్కరించుకొని ఈనెల 13 వ తేదీన నిజామాబాదు పట్టణంలోని సిన్నపల్లి గడీలో ఒక నృత్యప్రదర్శనము చేయబడుతుందనీ, ప్రఖ్యాత సినిమా నర్తకి కుమారి కమలాలక్ష్మణ్ నృత్య ప్రదర్శనాన్ని ఇస్తుందనీ ఆప్రదర్శనాన్ని విజయవంతం చేయాలనీ సమావేశమైన సభ్యులను కలెక్టరు కోరారు.

భారత దేశ ప్రణాళిక సమస్యలు

పరిశీలించుతున్న బ్రిటిష్ మహిళ బార్బరావార్డు

న్యూఢిల్లీ, జన 10

ప్రఖ్యాత బ్రిటిష్ ఆర్థికవేత్త అంతర్జాతీయ రాజకీయవ్యాఖ్యాత మిస్ బార్బరావార్డు భారత ప్రణాళికా నిర్ణాయక సంఘము ఆహ్వానముపై ఇటీవల భారత దేశానికి వచ్చారు ప్రస్తుత ప్రణాళిక సమస్యలను పరిశీలించి కార్యక్రమాలు ఎంతవరకూ అమలుజరిగినదీ తెలుసుకొని ప్రణాళికా నిర్ణాయక సంఘానికి సూచనలు ఇచ్చేపని రెడువారాలు చేశారు.

ప్రస్తుత అవాంతరస్థితి, దేశ రక్షణ, విదేశద్రవ్యము, ఎగుమతుల సమస్య దృష్ట్యా ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైన ఉక్కు, బొగ్గు, విద్యుచ్ఛక్తి, రవాణా సౌకర్యాలూ, ఆహారధాన్యాలఉత్పత్తి రంగాలకుతు పాకిని ప్రేల్చనారంభించాయి. గాయపడిన సైనికుడుగా వెనక్కు తీసుకుపోవటానికి అతడు యిష్టపడలేదు, అతడు శత్రువుకు తీవ్రనష్టాలు కలిగించాడు. తన స్థానంనుండి మరొకదానికి వెళ్ళుతుండగా ఆని కట్టుపూడి వేగులు బయటకు వచ్చాయి. భయపడక అతడు ఆఖరు క్షణం వరకు, బొందిలో ప్రాణం వున్నంతవరకు, తుపాకిని ప్రేల్చుతూనే వున్నాడు.

సేనావైద్య అధికారి డాక్టర్ సుబ్బాయు సంబంధించిన సంఘటన ఒకటి వుంది. అతడున్న స్థానాన్నివదలి సైనిక స్థావరానికి వెళ్ళమని చెప్పినపుడు డాక్టర్ సుబ్బా, "గాయపడిన నాసైనికులను విడిచినేను వెనక్కు పోను" అని కోపంతో గట్టిగా అరచి, అక్కడే వుండిపోయాడు. సిపాయ్ రతన్‌సింగ్‌కు (28)తొడలో తుపాకీగుండు కొట్టుకున్నప్పటికీ లెక్కచేయక యుద్ధంచేస్తూ కొండక్రేణులను పాకి వెళ్ళి తనసైనిక స్థావరానికి చివరకు తిరిగి వచ్చాడు.

సంప్రదాయాలకు అనుగుణం

దోగ్రాలలో సిపాయ్ గజేశ్ రామ్‌కు సంబంధించిన సంఘటన ఒకటుంది. తన తోటిసైనికులు లోహత్ నది ఈఒడ్డునుండి ఆఒడ్డుకు దేరుకోటానికై ఒక వంతెనగా పనిచేయటానికిగాను మంచుగడ్డ అంతచల్లగా వున్న ఆనదీజలాల మధ్యలో అతడు నిలబడ్డాడు.

ఆయుద్ధ చర్యలు ఎలాంటివంటే, పదిమంది యుద్ధంలోకి వెళ్ళితే నలుగురు మాత్రమే తిరిగి వచ్చేవారు. కొన్ని సందర్భాలలో 50మంది యుద్ధరంగానికి వెళ్ళితే పదిమంది మాత్రమే తిరిగి వచ్చారు. ఈసందర్భాలన్నింటిలోను మన సైనికులు, అక్కడ విధి నిర్వహణ కొనసాగిస్తున్న భారత సేనా రెజిమెంట్ల సంప్రదాయాలకు అనుగుణంగా ప్రవర్తించారు. జవాన్లు ఆఖరు మాటా ప్రేల్చబడేటంతవరకు పోరాడుతునే వున్నారు. ఆఖరు క్షణంలోనే ఆఫీసర్లు యుద్ధపాఠాన్ని విడిచి భద్రతా ప్రాంతాలకు చేరుకునేవారు.

ఈవాలాంగ్ యుద్ధంలో జవాన్లు, ఆఫీసర్లు అద్భుత ధైర్యసాహసాలను, శౌర్యపరాక్రమాలను ప్రదర్శించారు. ఈయుద్ధంలో గమనించవలసిన మరొక ముఖ్య విషయమేమంటే, ఆ ఫీసర్లు యితర సైనికుబు-వీరు వయసులోను, హోదాలోను చిన్నవారు పరిస్థితులను అద్భుతంగా అలవరచుకోగలిగారు. ఇది భవిష్యత్తుకు శుభసూచకం.

చావుకైనా లెక్కచేయకుండా పోరాటం

మన జవాన్ల ధైర్యసాహసాలు, శౌర్యపరాక్రమాలు, త్యాగాలగాథ గా ఈవాలాంగ్ యుద్ధం చిరకాలం గుర్తుంచుకోబడుతుంది అని "స్టేట్స్‌మన్" పత్రిక ప్రత్యేక విలేఖరి వాలాంగ్ నుండి పంపిన వార్తా సమాచారంలో తెలిపాడు ఈయుద్ధంలో భారతీయ ఆఫీసర్లు, జవాన్లు గొప్ప కీర్తిని గడించారు.

మూడుప్రాంతాల కూడలివద్ద జరిగిన భీకర యుద్ధంలో పాల్గొన్న వారిలో సుబేదార్ గోవిందసింగ్ ఒకరు.

నవంబరు 14ఉదయం ఈసుబేదారు శత్రుస్థావరాల వైపుకు పురోగమించాడు. లైట్ మెషిన్ గన్‌ను భుజాన తగిలించుకొని యితడు శత్రువుల బంకర్ల వైపుకు మెల్లగా దేక్కుంటూ వెళ్ళాడు. తన లక్ష్యానికి యింక 40గజాల దూరంలో వుండగా చైనా సైనికుడు, చెట్టుమీద కూర్చొని అతనిపై తుపాకి ప్రేల్చాడు. అయితే అతనికి అపకారం జరగటానికి ముందే ఈసుబేదార్‌కు చెందిన ప్లాటూన్ సభ్యులు కొందరు ఆచైనా సైనికుని చంపేశారు.

ఈసుబేదార్ శత్రువుల బంకర్లకు యింక 20గజాల దూరంలో వుండగా చైనావారు యితనిపై అగ్నివర్షం కురిపించారు. ఇతడు గాయపడినాడు. నేలమీద పడుకొని యితడు శత్రు బంకర్ల మీదకు తన లైట్ మెషిన్ గన్‌ను ప్రేల్చాడు. ఇతడు తనమెషిన్ గన్ ప్రక్కనే చచ్చిపడుండటం ఆతర్వాత యితని పాటూన్ సభ్యులు చూచారు.

సైనికులకు మందుల బహూకరణ

న్యూఢిల్లీ, జనవరి 10

భారత రెడ్‌క్రాస్ సంఘం సైనికాధికారులకు 9 వేల సల్ఫా మందుబిళ్ళలనూ, 2 వేల సీసాలయితరమందులను 98 మోతాదుల పెన్సిలినునూ, అనుపత్రులకూ అవసరమయ్యే షుమారు 3 వేల వస్తువులనూ అందజేసి 3. రేడియో సెట్లూ, గదిని వెచ్చజేసే హీటర్లూ, లౌడ్‌స్పీకర్లూ మొదలైన దానాపు 2700వస్తువులనూ. దాదాపు 4 వేల ఉన్నిదుస్తులనూ 12 వేలసిగరెట్లనూ, 200 పౌనుల బిస్కెట్లను; 300 ఆహారపు పొట్లాలూ కూడా సైనికాధికారులకు అందజేయబడ్డాయి.

లడఖ్‌లో అగ్రస్థావరాలను ఖాళీచేసి ఢిల్లీ వచ్చిన ఖండితీసులకు భారత రెడ్‌క్రాస్ సంఘం 20 దుప్పట్లనూ. 600 ఉన్ని దుస్తులను యిచ్చింది,

ప్రభుత్వ చిత్సలో తర్ఫీదు యిచ్చేందుకు భారత రెడ్‌క్రాస్ సంఘం గత వారంలో యిరు క్రొత్త కేంద్రాలను తెరిచి ఉంచబడుతుంది.

వాలాంగ్ రంగంలో:

భారతయోధుల వీరగాథలు

రక్షణ్యస్య సరిహద్దు ఏజన్సీ ప్రాంతములో జరుపబడిన యుద్ధచర్యల చరిత్ర, వాలాంగ్ లో జరిగిన భయంకర యుద్ధాన్నిగురించి చెప్పంది సంపూర్ణం కాదు, ఈయుద్ధం ఆఖరుకు ఆలస్యంగా జరిగిందని వదిలేస్తే ఆచరిత్ర అసంపూర్ణమౌతుంది. ఈయుద్ధంలోనే దిగ్బోయ్, సహర్ కోటియాలోని విలువైన సూచనలను శత్రువు హస్తగతం గాకుండా రక్షించటం జరిగింది.

ఈభయంకర యుద్ధంలో జవాన్లు ఆఫీసర్ల కొరకు, ఆఫీసర్లు సామాన్య సైనికుల కొరకు పోరాడారు.

ఆవాలాంగ్ యుద్ధ వీరులకు మనం చేయగలిగిందల్లా వారుచేసిన పనిని, వారు నిర్వహించదలచుకున్న కార్యకలాపాలను గురించీ, యిండ్లకు తిరిగి పోకుండా వారు అందుకై తర్ఫీదు పొందటాన్ని గురించీ వారి దేశస్థులకు చెప్పటం మాత్రమే.

వాలాంగ్ యుద్ధాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందంటానికి మరో కారణం గూడావుంది. ఈ యుద్ధంలోనే మనం చైనావారి ఆయుధాలను, పరికరాలను పట్టుకున్నాము. ఈయుద్ధంలోనే మన సేనానాయకులు చైనావారి పద్ధతులు, యుద్ధవ్యూహాన్ని గురించి పూర్తిగా తెలుసుకోగలిగారు. ఈవిజ్ఞానం మున్ముందుమనకు బాగా ఉపయోగపడగలదని నిస్సందేహంగా చెప్పవచ్చు మన సైనికులకు అటోమాటిక్ ఆయుధాలతో కొత్త పద్ధతులలో శిక్షణ యివ్వటంలో ఈ విజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకుంటున్నాము.

అనిష్టంతో తిరోగమనం

పెద్దగా నష్టాలు కలిగినప్పటికీ గూడా మనసైనికులు, అనిష్టంగానే తిరోగమించారు, బ్రిగేడియల్ నవీన్ చంద్ రాలే చెప్పినట్లు "మరో రోజున యుద్ధం చేయడానికిగాను బ్రతికుండటానికే" వారు అలా చేశారు.

చారిత్రాత్మకమైన ఆ వాలాంగ్ యుద్ధంలో పాల్గొన్నడోగ్రాలు, కుమాయూనీలు, సిక్కులు, గోర్ఖాలను వారి యొక్క విడుదలైన ఆఫీసర్లను లుకుంటోటానికిచేసే ప్రయాణం హృదయాన్ని స్పందింపజేసే అనుభూతిగా వుంటుంది.

అగ్రశ్రేణులనుండి వచ్చే సైనికులు నూతన రిక్రూట్లతోగూడా కలిసివచ్చే సైనికులు పగలంతా ఆయుధాలతోను, కొండయుద్ధంలోను శిక్షణ పొందుతున్నారు. రాత్రివేళ అడవిలో చలిమంటకు చుట్టూకూర్చొని చలి కాచుకుంటూ తమ సేనానులను ప్రశంసిస్తూను, దేశప్రభావాన్ని పొగుడుతూను పాటలు పాడుతారు.

వారిని చూచినపుడు వర్ణికా విలేఖరులకు కూడా ఉత్సాహం కలిగింది. దోగ్రాలు యుద్ధనృత్యాన్ని నిర్వహిస్తుండగా దానిలోవారు పాల్గొన్నారు. తమ ఆఫీసరు లెఫ్టినెంట్ కర్నల్ ఆర్. ఎస్. పఠానియాను ప్రశంసిస్తూ ఆసైనికులు పాటలు పాడారు. ఆయుద్ధంలో లెఫ్టినెంట్ కర్నల్ ఆర్. ఎస్. పఠానియా యొక్కలోపలి ఉపరుపరకు ఆరుకుపాకి గుండ్ల రంధ్రాలు, అతనిఅబ్బాయికు రెండు రంధ్రాలు యేర్పడినాయి.

వారిలో ఎవ్వరూ తాము నిర్వహించిన పనులను గురించి చెప్పుకోరు. ఇతరులు చేసిన పనులనే వారు ప్రశంసిస్తారు. కథలో చెప్పిన పిల్లి తొమ్మిది తడవలు చచ్చి బ్రతికింది. కానీ దోగ్రాల ఆఫీసరు లెఫ్టినెంట్ కర్నల్ పఠానియాకు 99సార్లు అట్టి గండాలు తప్పిపోయాయి.

వీరోచిత కృత్యాలు

ఒక్కొక్కరు నిర్వహించిన వీరోచిత కృత్యాలను గురించి చెప్ప మొదలెట్టితే దానికి అంతుండదు. ఏదో ఒకటి రెండు చెప్పుతాను, సిపాయ్ నాయక్ సింగ్ శత్రువుల మోర్టారు దెబ్బకు గురైనాడు. అతని పేరుకు బయట కొచ్చేశాయి, అయితే తన బంకరును వదలి వెళ్ళటానికి అతడు యిష్టపడలేదు. కట్టుకట్టించకర్వాత అతడు యుద్ధరంగానికుతు పాకిని ప్రేల్చనారంభించాడు. గాయపడిన సైనికుడుగా వెనక్కు తీసుకుపోవటానికి అతడు యిష్టపడలేదు, అతడు శత్రువుకు తీవ్రనష్టాలు కలిగించాడు. తన స్థానంనుండి మరొకదానికి వెళ్ళుతుండగా ఆని కట్టుపూడి వేగులు బయటకు వచ్చాయి. భయపడక అతడు ఆఖరు క్షణం వరకు, బొందిలో ప్రాణం వున్నంతవరకు, తుపాకిని ప్రేల్చుతూనే వున్నాడు.

విశ్వ పంచాంగం

బ్రెమెన్‌లో ఖగోళ గడియారం విశేషాలు

బాన్, జనవరి 10

మామూలుగా సమయాన్ని వివరిస్తూ ఖగోళ వివరాలను పంచాంగ వివరాలను చెప్పే గడియారం ఒకటి పశ్చిమజర్మనీలోని బ్రెమెన్ నగరంలో స్థాపించేరు, జనార్పణగా ఉంది పంథొమ్మిదివందల అరవై ఏడులో ఐక్యరాజ్యసమితి వారు అమలులో పెట్టబోయే పంచాంగాన్ని వివరించే మొట్టమొదటి సాధనం.

గడియారాలు మరమ్మతు చేసే ఒక దుకాణం కిటికీ దగ్గరజనగుమిగూరి ఈ క్రొత్త రకం గడియారాన్ని చిన్న పోయి చూస్తున్నాడ. అయితే పైకి ఈ గడియారం అంత డాబుగా కనిపించక పోయినా జనాన్ని మాత్రం ఆకర్షిస్తున్నది, ఇందులో రెండు వెండిపూత ఫలకాలున్నాయి. రాత్రి ఆకాశాన్ని వివరించే నక్షత్ర భాగం కూడ ఇందులో ఉంది. అందులోనే చంద్రుని కళలు కూడా ఉన్నాయి. బంగారపు పూత పెట్టబడిన మరొక ఫలకం మీద రాశి చక్రాలున్నాయి, అరాశిగోపాలాంతా ఈ గడియారాన్ని చూచి దిగ్భ్రమ చెందేరు, ఇది నెలనులో భాగం కూడ తప్పు చూపించదు. ఇటువంటి గడియారం పదివంచంలో ఎక్కడా ఇంకా రూపొందించలేదు, పంథొమ్మిదివందల అరవై ఏడులో ఐక్యరాజ్యసమితివారు అమలులో పెట్టబోయే పంచాంగం ఈ గడియారంలో ఒక భాగం.

"ఈ క్రొత్త గడియారం నాజీవిత కృషి, ఆదేనా జీవిత ఫలం, అదే లేకపోతే నా జీవన మార్గమే మరొక విధంగా ఉండి ఉండును" అని దాని నిర్మాత హేన్స్ లాస్గ్ అన్నారు. ఈయన వయస్సు ముప్పై ఎనిమిది సంవత్సరాలు. తూర్పు జర్మనీ నగరమైన డ్రెస్డెన్‌లో ఈ గడియారపు పని ప్రారంభించి తరువాత పశ్చిమ జర్మనీలో పూర్తి చేసి కృతకృత్యుడయ్యాడు. ఈ పనిలో సుమారుమూడు వేల ఐదు వందల గంటలు నిమగ్నుడైయ్యారు. నిముషానికి సంబ

జిల్లాలవార్తలు

వర్షకొండ పాఠశాలనుండి రు. 58 విరాళం

వర్షకొండ, జనవరి 10

కరీంనగర్ జిల్లా మెట్పల్లి తా॥ వర్షకొండలోని జిల్లాపరిషత్తు మాధ్యమిక పాఠశాలద్వారా మొత్తం 58 రూపాయలు రక్షణనిధికి పంపబడ్డాయి. శ్రీ మల్లేశం ఒకరే రు. 10 విరాళమిచ్చారు.

మెట్టుపల్లి "వ్యవసాయ మార్కెట్ కమిటీ" చైర్మన్ ఎన్నిక

మెట్టుపల్లి, జనవరి 10

మెట్టుపల్లి "వ్యవసాయ మార్కెటు కమిటీ"కి శ్రీ చేపూరి రాజయ్య చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ ఎన్నిక డిసెంబరు 31 న జరిగింది.

మహబూబునగరం వాన్ బ్లాకు ఉపాధ్యాయ సంఘమెన్నికలు

(స్వ. వి)

మహబూబునగర్, జనవరి 10

జనవరి 4 తేదీ స్థానిక మోడల్ బేసిక్ స్కూల్‌లో మహబూబు నగరం వాన్ బ్లాక్ ప్రాంత ఉపాధ్యాయుల సమావేశము శ్రీ నారాయణ అధ్యక్షతన జరుపబడి సంఘ కార్యవర్గము ఎన్నుకోబడినది. ఈ యెన్నికల నిర్వహణలో రిటర్నింగ్ ఆఫీసరుగా శ్రీ వి. రామస్వామి నియమింపబడ్డారు మూడువందల మంది ఉపాధ్యాయులు ఈ యెన్నికల పాల్గొని దిగువ సభ్యుల యెన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ శ్యామసుందరావు ఉపాధ్యక్షులు శ్రీమతి, కరీమున్నిసా బేగం కార్యదర్శి వెంకటరామయ్య సహ. కార్యదర్శి బాలకృష్ణయ్య కోశాధికారి, నారాయణారెడ్డి సభ్యులు ఎన్నికయినతరువు జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ జానకిరాం వి. వెంకటకృష్ణము ఉపన్యసించారు కృతజ్ఞతానంతరము అల్పాహార విందుతో సమావేశము ముగించబడినది.

వాణిజ్య పరిశ్రమల శాఖ డిప్టీ డైరెక్టరు శ్రీఎం ఎస్. రెడ్డికి వీడ్కోలు

మహబూబ్‌నగర్, జనవరి 10

స్థానిక వాణిజ్య పరిశ్రమలశాఖ 4 తేదీ కార్యాలయ ఉద్యోగులుఆయన వద్ద వీడ్కోలు విందు జరిపించారు. శ్రీ రెడ్డి తమ కాఉద్యోగులందరితో హస్తకాలవముచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. వీరిస్థానములో శ్రీమనోహరసింగ్ డిప్టీడైరెక్టరుగా ఇచ్చటికి వచ్చారు.

జిల్లావిద్యాశాఖ కార్యాలయములో పాల డబ్బాల బ్లాక్‌మార్కెట్టు?

(స్వ. వి.)

మహబూబ్‌నగర్, జనవరి 10

కేంద్రధార్మిక సంస్థనుండి విద్యార్థులకు ఉచితముగా పంపబడు పాల డబ్బాలు, మొక్కజొన్న రవ్వ, నూనె మొదలగు తిను బండారముల నిలువ కారణమై స్థానికజిల్లా విద్యాశాఖవారి అధ్వర్యములో ఒక గోదాము ఏర్పాటు చేయబడి జిల్లామొత్తములో 307 పాఠశాలలకు సప్లై చేయబడుచున్నవి. ఈ భోజన సౌకర్యమును దాదాపు 20 వేల మంది విద్యార్థులు విద్యార్థినులు అనుభవించుచున్నారు.

విద్యాశాఖ కార్యాలయములో ఈవంచిణి విభాగములో పని చేయుచున్న ఇద్దరు ఉద్యోగులు కొన్ని మానములనుండి పాలడబ్బాలను దొంగ లెక్కలద్వారా మిగుల్చుకొని బ్లాక్ మార్కెట్టుద్వారా ధనము సంపాదించుచున్న వ్యవహారం మొఖట వారిద్దరు రహస్యంగా డబ్బు పంచుకునే పేచీలో బయటపడినట్లు తెలుస్తున్నది. మానము క్రిందటఒకఇన్ స్పెక్టరు ఈగోదామును పర్యవేక్షించగా రిజిష్టరులో నున్న పాలడబ్బాల సంఖ్య వ్యవహారం గోదాములో డబ్బాలు కనుపడనందున అను మానముతో పైఅధికార్లకు తెలుపగా శేర్ వంస్థ ప్రతినిధి జె. యస్, లూయీ ఇచ్చటికివచ్చి శ్రద్ధతో పర్యవేక్షణ సాగించినారు, ఈసందర్భంగా ఈఉద్యోగులు చేసిన రహస్య కార్యక్రమాలు దొంగలెక్కలు చాలావరకు బయటబడినట్లు తెలిసినది.

కోయిలకొండ గ్రామ పాఠశాలకు పాలడబ్బాలు పంపినట్లు రిజిష్టరులో వ్రాయబడినది కాని పర్యవేక్షకులు కోయిలకొండవెళ్ళి దర్యాప్తు చేయగా అక్కడికి పాలడబ్బాలు అందలేదని తెలిపినపడట. ఈమధ్య ఈనెల 3,4తేదీలలో విద్యాశాఖ డిప్టీ డైరెక్టరు శ్రీ జగన్నాథము ఇచ్చటికివచ్చిన సందర్భములో జిల్లావిద్యాశాఖ కార్యాలయములో జరుగుచున్న బ్లాక్ మార్కెట్టు వివరాలను కార్యాలయ ఇతర వివరాలను సేకరించుకొని వెళ్ళినట్లు కూడా తెలుస్తున్నది.

ఖమ్మం జిల్లాలో పంటల పరిస్థితి

శ్రీ కె. కిషన్‌రావు విజ్ఞప్తి ప్రకటన

ఖమ్మం, జన 10

జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొలిపాక కిషన్ రావు దిగువ ప్రకటన చేస్తూన్నారు:

"నిర్ణీతమైన ధరల ననుసరించి ధాన్యం కొనగోలు పద్ధతిని ప్రభుత్వం వెంటనే ప్రవేశపెట్టి ఈఅత్యవసర పరిస్థితిలో రైతులపైగల ఆదనపు బాధ్యతలను గుర్తించి వాటి సక్రమ నిర్వహణకు ప్రభుత్వము తోడ్పడవలసిన అవసరం ఎంతైనా వున్నది.

ఖమ్మం జిల్లాలో ఈసంవత్సరం వరి పంట పూర్తిగా దెబ్బ తిన్నది ఇతర సస్యాల వైఖరికూడా తీరని నిరాశాజనకంగా వున్నది. ఈ పరిస్థితుల నన్నిటిని ఎదుర్కొని రైతు ప్రస్తుత జాతీయానవసరాన్ని దృష్టిలో పుంచుకొని రాష్ట్ర ప్రభుత్వము అమలుపరచే అదనపు శిస్తును కూడా చెల్లించవలసిన అవసరం ఏర్పడ్డది. ఇతర కొనుగోలు వస్తువుల ధరల తీవ్రత అధికతరంగా వున్నది.

ఈ పరిస్థితిలో రైతు దుర్భర పరిస్థితిని ఎదుర్కొన్న ప్రభుత్వం వెంటనే తోడ్పడవలసినదిగా కోరుతూ వున్నాను. (స్వ. వి.)

కవిరాజ వర్ధంతి

తెనాలి, జనవరి 10

కవిరాజ త్రిపురనేని రామస్వామి చౌదరి, 20వ వర్ధంతి, వారోత్సవాలు యీనెల 17 వ తేదీను డి ప్రారంభమవుతయనీ స్వాతంత్ర్యేచ్ఛ రేకెత్తించి యుద్ధపురోజుల్లో, భారతీయుల ప్రదీప్తి కావించిన కవిరాజు. వర్ధంతిసభలు విరివిగా జరిపి కవిరాజు సాహిత్యాన్ని బాగా ప్రచారంచేయాలని శీకన్నెంటి జగ్గయ్య విజ్ఞప్తిచేశారు.

భారతదేశం గురించిన ప్రాచీన గ్రంథం

రష్యన్ భాషలో ప్రకటన

తాష్కెంట్, జనవరి 10

మధ్యఆసియాకు చెందిన ప్రఖ్యాత [illegible] మొలిల్ హింద్ అనే గ్రంథం రష్యన్ భాషలో యిక్కడ ప్రకటింపబడింది. అరబ్బు భాషనుండి అది "భారతదేశం" అన్నశీర్షికతో రష్యన్ భాషలోకి అనువదింపబడింది, వచ్చే సంవత్సరము అది ఉజ్బెక్ భాషలోకూడా అనువదింపబడుతుంది.

బిరూని తన గ్రంథంలో భారతదేశ చరిత్రనుగురించి, ప్రజల మతవిశ్వాసాలగురించి, భారతదేశ కళలు, విజ్ఞాన శాస్త్రాలగురించి వ్రాశారు.

ఈమహా పండితుడు వ్రాసిన మరి రెండు గ్రంథాలు అచ్చుకు తయారు చేయబడుతున్నాయి 'మసూదియాన్' "కితాబ్ సైదానా" అన్న యీ రెండు గ్రంథాలు మధ్యయుగపు వైద్యశాస్త్రానికి సంబంధించినవి.

దక్షిణ ఆఫ్రికాలో గాంధీజీ ఆత్మీయుడు

డాక్టర్ ఆల్బర్ హెచ్. వెస్ట్

భారత సందర్శన

న్యూఢిల్లీ జనవరి 10

దక్షిణ ఆఫ్రికాలోమహాత్మాగాంధీ ఆత్మీయులు ఫోయినిక్స్‌లోని మహాత్మాగాంధీ ఆశ్రమంలో మొట్టమొదట స్థిర నివాసం యేర్పాటు చేసుకున్నవారు అయిన శ్రీ ఆల్బర్ట్ హెచ్. వెస్టు భారత ప్రభుత్వ ఆహ్వానం మీద భారత దేశాన్ని సందర్శిస్తారు. ఈయన ఈ దేశంలో జనవరి 13 నుండి ఫిబ్రవరి 24 వరకు మొత్తం ఆరువారాల పాటు పర్యటిస్తారు. దక్షిణ ఆఫ్రికాలో ఈయన "ఇండియన్ ఒపినియన్" పత్రిక శాఖాలకు యింగ్లీషు విభాగాన్ని నిర్వహించారు ఆతర్వాత లండన్‌లోమహాత్మాగాంధీ ప్రతినిధిగా పని చేశారు.

బాపుతోజరిపినఉత్తరప్రత్యుత్తరాలు మొదలైనవి శ్రీవెస్టువద్ద చాలా వున్నాయి. భారత దేశానికి వీటినన్నిటినీ బహూకరించాలని ఈయన ఉద్దేశిస్తున్నారు భారత దేశంలో ఈయన బాపూజీవితం, కార్యకలాపాలతో సంబంధమున్న వారిని కలుసుకుంటారు. శాంతినికేతనం నుండి ఈయన తన పర్యటనను ప్రారంభిస్తారు1968 జనవరి15నఅక్కడఆచార్య వినోభాభావేనుకలుసుకుంటారు. దక్షిణ ఆఫ్రికాలో సత్యాగ్రహ ఉద్యమ ఆరంభంఅభివృద్ధిని స్వయంగా చూచిన శ్రీవెస్టు 80 సంవత్సరాలకు మించి వయసు ఉన్నప్పటికీబాపు ఆదర్శాల ప్రచారానికి నిర్విరామంగా కృషిచేస్తున్నారు.

చైనాయువజనుల వ్యథ, సందేహాలు

న్యూఢిల్లీ, జనవరి 10

చైనాప్రజలపై బూర్జువాభావాల ప్రభావం పడుతూనేఉన్నదని పెకింగ్‌కు చెందిన ఒక వార్తాపత్రిక వ్రాసింది.

'పభుత్వం అజ్ఞలను తలదాల్చి పన్నెండు సుదీర్ఘ సంవత్సరాలు కష్టపడి చెమటోడ్చి పనిచేశారు. ఇప్పుడు వారు తమకృషి సత్ఫలితాలను అనుభవించాలని కోరుతున్నారు. మరికొంచెం ఎక్కువ కష్టపడి పునించాలుభుజించాలని, పూర్వంకంటె మంచి దుస్తులు ధరించాలని. హాయిగా బ్రతకాలని కోరుకొంటున్నారు. చైనా ప్రజలు, కాని ఇదంతా బూర్జువా మనస్తత్వంకాక మరొకటి కాదని పెకింగ్ పత్రిక అభిప్రాయం.

చైనావారి పత్రికలనిండా విషాదకరమైన విషయాలు వ్రాసిన ఉత్తరాలు ప్రచురించబడివాయి. అనేక మంది యువతీ యువకులు తీవ్రసంక్షోభం అనుభవించారు. అనుమానాలు వారి మనస్సులను వికారికలు చేస్తూ వచ్చాయి. ప్రపంచంలో ఇతర అన్ని చోట్ల లాగానే ఇక్కడకూడా యువకులు దేశాన్ని ప్రేమిస్తున్నారు. దేశం కోసమని 12 సంవత్సరాలు నిర్విరామంగా కష్టపడి పనిచేశారు. ప్రభుత్వం వారికి మేట ముందడుగు కార్యక్రమం చూపించి, ఆకార్యక్రమం యొక్క ఉన్నత లక్ష్యాలను చూపించి ఎన్నో ఆశలు కల్పించి, ఎన్నో వాగ్దానాలు చేసింది, ఈకార్యక్రమం లక్ష్యాలు వారిని ఆకర్షించాయి. కాని ఈమేటి ముందడుగు వెనక్కు తన్నింది. అనుకున్న సత్ఫలితాలు కలుగలేదు. లక్ష్యాలు అధోగతి పాలయ్యాయి. కొన్ని పరిశ్రమలు పనిచెయ్యడం మానేశాయి. వ్యవసాయం దెబ్బతిన్నది. చైనాలో కొన్నిచోట్ల ఆకలి బాధ, కరువు బయలుదేరింది. చైనాలో అంతటా ప్రజలలో-ముఖ్యంగా యువజనంలో -ప్రభుత్వం తమ్ము మోసగించిందనే భావం ప్రబలింది. ఎక్కడో ఏదో బ్రహ్మాండమైన తప్పు జరిగిపోయిందని వారు బాధ పడ్డారు.

పూర్తిగా ప్రభుత్వంచెప్పు చేతల్లో ఉన్న చైనా పార్లమెంటు-పీపుల్సు కాంగ్రెస్ - రహస్య సమావేశం జరిపింది. చాలాపెద్ద విమర్శ వచ్చింది. కార్యక్రమం విఫలమైందని కొంతవరకు అంగీకరించడం జరిగింది. లెక్కలు మాత్రం కావాలని పెంచి కొండంతగా చూపించారు. మేటి ముందడుగు [illegible] ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించడం మొదలుపెట్టారు. పార్టీ పత్రికల సంపాదకులు ఉత్తరాలు అసంఖ్యాకంగా వచ్చాయి. యువజనులందరూ సంక్షోభం చెందుతూ తమ అనుమానాలు, బాధావ్యక్తంచేస్తూ ఉత్తరాల వర్షం కురిపించారు.

పార్టీ పెద్దలు వీరికి ఎలా సమాధానం చెప్పారు? కొన్ని సార్లు వాదించారు. ఎక్కువమందిని భయపెట్టారు, బూర్జువా ప్రభావం సోకి చెడి పోతున్నారు. జాగ్రత్త అని భయపెట్టి నోరు నొక్కడానికి ప్రయత్నించారు. "ప్రజలు సౌఖ్యాల వెంట పడకూడదు. వారు ఎప్పుడూ పోరాడుతూ ఉండాలి." "పొలాలకు మరలండి పరిహద్దు ప్రాంతాలకు పర్వత ప్రాంతాలకు, పచ్చిక బీడులకు, తరలి వెళ్ళండి. అప్రాంతాలు బాగు చెయ్యండి" అని ఆజ్ఞలు జారీ అవుతాయి. వారు కొంచెం తటపటాయించారా దానిఅర్థం వారుబూర్జువా ప్రభావంతో పడాలన్న మాటే. ఇది వదిలించడానికి వారికి కఠిన పద్ధతులు సిద్ధంగా ఉంటాయి.

చైనాయువకులకు పత్రికల ద్వారా ఇటువంటి సలహాలు వస్తుంటాయి. అవి ఎవరు వ్రాస్తారో చైనా యువకులకు తెలియదు. కాని ఆవ్రాసే వారి వెనుక ఎవరున్నారో వారికి తెలుసు. ఆగొంతు ఎవరిదో వారికి గుర్తే.

అనుమానాలతో బాధ పడుతున్న చైనా యువకుల ప్రయోజనం కొరకు ఈ "విచిత్రవాణి" ఏమంటున్నదో ఒక పెకింగ్ పత్రిక ఇలా వ్రాసింది. "స్వర్గంతో పోరాడడమంటే మనకు ఎంతో ఆనందం. భూమితో పోరాడడమన్నా మనకు ఆనందమే. ప్రజలతో పోరాడడమన్నా మనకు ఆనందమే."

ఈగొంతు ఎవరిది?

చైనా నియంతలకు నియంత మావోత్సేతుంగ్ ది.

రాష్ట్రపౌరరక్షణ కమిటీలో వైస్ అడ్మిరల్ కటారికి సభ్యత్వం

హైదరాబాద్, జనవరి 10

హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డురవాణా కార్పొరేషన్ చైర్మన్, వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారిని రాష్ట్రకమిటీలో సభ్యునిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపౌరరక్షణకమిటీ అధ్యక్షులు నామినేటు చేశారు.

దిరాంగ్‌లో చైనావారి దోపిడి

బోండిలా నేలాల మధ్య ఉన్న దిరాంగ్ గ్రామాన్ని చైనావారు ఖాళీ చేస్తూ చేస్తూ పూర్తిగా దోపిడీచేశారని స్పష్టమవుతోంది.

నీఫా పరిపాలన శాఖ మాపాంచెం డెంటు కార్యాలయాలు, రెసెడెంటు మేజిస్ట్రేటు కార్యాలయాలలో చొరబడి చైనావారు ఒక్కవస్తువులేకుండా ఎత్తుకొనిపోయ్యారు. తాము మోసుకొనిపోలేనివాటిని నాశనం చేశారు. ఆఖరికి మానవ కారుణ్యం దృష్ట్యా అయినా స్థానిక అనువత్రిని కూడా వారు విడిచిపెట్టలేదు. ఈ అనువత్రిని కూడా దోచుకున్నారు.

ఇక ఈ దారిలో దారి పొడుగునా టెలిఫోను స్తంభాలు పడగొట్టి చాలా ఖరీదైన తాగి తీగలు కత్తిరించుకు పొయ్యారు.

దిరాంగ్‌లో మారు సంవత్సరాల నాటి కోటలో చైనావారు మకాం పెట్టారు. గ్రామస్థులను వంటచెరుకు మోసుకొని రావడానికి, నీళ్ళు తోడి పొయ్యడానికి కేవలం కూలీలుగా ఉపయోగించుకొన్నారు.

తమకు రోజు కూలి క్రింద వెండి నాణెం ఇచ్చానని కొంతమంది గ్రామస్థులు చెప్పారు, కాని అవి ఏమైనాయో ఒక్కటి తెచ్చి చూపించలేక పొయ్యారు. వారు దగ్గర మిగిలిన కొన్ని లోపు బేడ్జీలు మాత్రమే; వాటిపై మావోత్రేతుంగ్ ఫొటోలు ముద్రించబడి ఉన్నాయి.

దిరాంగ్ గ్రామంలోనూ, ఆ పరిసర కుగ్రామాలలోనూ గల పశుగణం యావత్తూ మటుమాయమైంది. చైనా సైనికులు వీటిని స్వాహా చేశారు. దాదాపు 500ఆవులను చంపివిశ్నారు. ఇకవారు చంపుకొని తిన్న వందల సంఖ్య లెక్కకు మించి ఉంది. కొన్ని వందల కంచర గాడిదలను తోలుకు పొయ్యారు.

పశుగణం యావత్తూ మటుమాయం

దిరాంగ్‌లో ఒక చిన్న పిండిమిల్లు ఉంది. చైనావారు దిరాంగ్ గ్రామస్థులమ బలవంతపెట్టి జొన్న పంట అంతా మిల్లుకు తెప్పించారు. జొన్న పిండి బుక్కారు. జొన్నల నుంచి [illegible] తాగేశారు.

వీటిఅన్నింటికీప్రతిఫలముగా చైనావారు గ్రామస్థులనందరినీ పిలిచి ఒక సభ ఏర్పాటుచేసి ఆ సమావేశంలో చిన్నచిన్న తేయాకుపొట్లాలు. ఉప్పల పంచిపెట్టారు. మేం ఇక్కడ స్థిరపడ్డాక ఇంకా మంచిమంచి తిను బండారాలివీ వస్తాయి అప్పటిదాకా మమ్మల్ని మీరు పోషించాలి: అని కల్లబొల్లి మాటలు చెప్పారు. ఈ గ్రామానికి ఉత్తరంగా 8 మైళ్ళ దూరంలో గల "తిస్కర్" శిబిరంపై కూడా చైనావారి కన్నుపడింది, వారు అక్కడకు రాకముందు ఈప్రాంతెక్టునిబ్బంది తప్ప నిరక్షరాస్యులు ఆశిబిరం విడిచి వెళ్ళిపోతూ అక్కడ పలిలివెళ్ళిన సామగ్రిని కత్తులు పూర్తిగా పాడుచేశారు.

భారీ యంత్రాలను, పెద్ద పెద్ద మోటారు వాహనాలను తరలించుకు పోవడానికి వీలులేక చైనా సైనికులు వాటిలో విది భాగాలను పూర్తిగా ఊడదీసి దొంగిలించుకొని పొయ్యారు.

లడఖ్‌లో భారత సైనికులలో

క్రొత్త చైతన్యం

చైనా దురాక్రమణదారులు జరిపిన దాడులు ప్రారంభములో కలిగిన అపజయాలమూలముగా కలిగిన బాధ ఇప్పుడు మన జవాన్ల హృదయాలలోంచి పూర్తిగా తొలగిపొయిందనీ, లడఖ్‌లో మనసరిహద్దు స్థావరాలన్నింటిలోనూ ఒక కొత్త ఆశాభావము కన్పిస్తున్నదనీ యుద్ధరంగ ప్రాంతాలన్నీ పర్యటించి ఇటీవలే తిరిగి వచ్చిన ఒక భారతీయ సైనిక పరిశీలకుడు వ్రాస్తున్నాడు.

ఇక్కడ సైనికులకు అప్పటి పరిస్థితులలో చేయగలిగినదంతా చేశామని విశ్వాసము కలిగింది. వారు పూర్వం ఎప్పటికంటెకూడా ఎక్కువగా చైనా సవాలును ఎదుర్కోడానికి దృఢ నిశ్చయులై ఉన్నారు. పూర్వంకంటె మంచి ఆయుధాలు చేతికి రావడము మూలముగా వారికి మరింత విశ్వాసం కలిగింది. తమ శక్తి సామర్థ్యాలు ఏప్పుడు ప్రదర్శిద్దామా అని వారు ఎదురుచూస్తున్నారు. అంతిమ విజయం మనదేనన్న దృఢవిశ్వాసము కలిగింది. పరిస్థితి ఎలామారినా ఎదుర్కోడానికి గ్రామ ప్రతివారూ జాగరూకులై సర్వ సన్నద్ధముగా ఉన్నారు.

ఛుషూరు విమానాశ్రయానికి అవల పర్వతాలలో వాతావరణము ప్రశాంతముగా ఉంది. కొద్దిరోజుల క్రిందట కన్పించిన హడావిడి ఏమీ లేదు, కాని తర్వాత ఏమవుతుందో ఎవ్వరూ చెప్పలేరు.

పగలూ, రాత్రీ కూడా నీరుగడ్డకట్టే ఉష్ణోగ్రత ఉంటోంది. ఇటువంటి వాతావరణములో కూడా జవాన్లు కమాండర్లు తమతమ విధ్యుక్త ధర్మాలను నెరవేరుస్తున్నారు.

విద్యార్థి దేశభక్తి

రాళ్ళు పగులగొట్టి ఆర్జించిన రూపాయి జాతీయ రక్షణ నిధికి విరాళం

న్యూఢిల్లీ, జన 10

మనేసర్‌లోని ప్రభుత్వ హైస్కూలులో ఏడవ తరగతి చదువుకున్న 12 సంవత్సరాల వయసు బాలుడు భగ్ మల్, ఒక కంట్రాక్టరుకు ఒక రోజల్లా రాళ్ళుపగుల గొట్టి యిచ్చి, ఒకరూపాయిని సంపాదించి ఆడబ్బును జాతీయ రక్షణ నిధికి తన విరాళంగా యిచ్చారు.

తన తోటి విద్యార్థులు జాతీయ రక్షణ నిధికి డబ్బు యిస్తుండగా తాను మీదరికం మూలాన విరాళము యివ్వలేకపోయినందుకు అతడు దుఃఖించాడు. డబ్బును ఆర్జించుకోటానికి ఏదైన ఉద్యోగాన్ని చూపమని అతడు తన హెడ్‌మాస్టర్‌ను కోరాడు. అయితే హెడ్‌మాస్టర్ అతనికి ఏమీ సహాయం చేయలేక పోయాడు.

జాతీయ రక్షణ నిధికి విరాళాలను యిష్టమైతేనే యివ్వవచ్చునని, దానికి నిర్బంధం ఏమీ లేదని హెడ్‌మాస్టరు చెప్పినప్పటికీ, ఆ పిల్లవాడు విరాళాలివ్వటంలో తోటి విద్యార్థులలో వెనకపడరాదని తలంచాడు. అందుచేతనే ఒకరోజు రాళ్ళను పగులగొట్టి వచ్చిన డబ్బును జాతీయ రక్షణ నిధికి యిచ్చాడు.

భగమల్ చేసినపనిని గురించి చిన్నపుడు ఆ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అతన్ని పూలమాలలువేసి గౌరవించారు.

ఇంటికి గుప్పెడు బియ్యం

మధ్యప్రదేశ్‌లో రాయ్‌పూర్‌కు చెందిన బ్రహ్మపురి ప్రాంతంలోని బీద ప్రజలు, యింటింటికి ఒక గుప్పెడు బియ్యం చొప్పున ప్రోగుచేసి 40 కిలోగ్రాముల బియ్యాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు.

ఆరు "లడ్లు"వున్నసంచినొకదాన్ని వేలంవేయగా రూ. 601 లభించాయి. అది జాతీయ రక్షణ నిధికి విరాళంగా యివ్వబడింది. ఒక బీదవాడు ఆలడ్లను [illegible] ఒక బహిరంగ సభలో వాటిని వేలంవేశారు. ఆ బహిరంగసభకు గోవా లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ టి. శివశంకర్ అధ్యక్షత వహించారు, వేలం అనంతరం ఆ "లడ్లను" తిరిగి యిచ్చేశారు,

సర్వం త్యాగం

మధ్యప్రదేశ్‌లో కట్టెలు కొట్టుకొని బ్రతికే కంఛోలే, దుర్భర దారిద్ర్యముతో బాధ పడుతున్నప్పటికీ, తనకున్నదాన్నంతా జాతీయ రక్షణ నిధికి విరాళంగా యిచ్చాడు. యథాప్రకారంగా రోజువారీ రేషన్ కొనుక్కోటానికి మార్కెట్టుకు వెళ్ళుతుండగా మధ్యలో అతడు జాతీయ రక్షణ నిధి సహాయార్థం యేర్పాటు చేయబడిన ఒక బహిరంగసభను చూచాడు. అది అతన్ని ఆకర్షించింది. తాను చేయగలిగిందేమిటో అతడు క్షణంలో నిర్ణయించుకో గలిగాడు.

జేబులో చేయిపెట్టి, ఆ రోజున తాను సంపాదించిన డబ్బు నంతా (రూ.2) బయటకు తీశాడు. అయితే అంత కొద్దిడబ్బును దేశ రక్షణ కృషి కొరకు యివ్వటం కాగుండదేమోనని జంకాడు. వెంటనే యిటికి వెళ్ళి యిత్తడి పళ్ళాన్ని తెచ్చి దాన్ని కాకట్టు పెట్టి జాతీయ రక్షణ నిధికి రూ. 5 విరాళంగా యిచ్చాడు.

మద్యానికి స్వస్తి చెప్పి రక్షణ నిధికి విరాళం

మధ్యప్రదేశ్‌లో కాగుడుకు బాగా అలవాటుపడ్డ ఒకవ్యక్తి కాగుడును మానేసి తొలి విరాళంగా జాతీయ రక్షణ నిధికి రూ. 18 యిచ్చాడు. దుర్గులో మాజీ సిపాయ్ ఒకడు తన పాత ఉన్ని కోటును, పదిరూపాయలను జాతీయ రక్షణ నిధికి విరాళంగా యిచ్చాడు. మధ్యప్రదేశులో పాజా పూర్ మున్సిపల్ బోర్డులో చౌకిదార్ రూ. 288 గల తన ప్రావిడెంట్ ఫండ్‌ను పూర్తిగా జాతీయ రక్షణ నిధికి విరాళంగా యిచ్చాడు.

....—

ప్రజోపయోగకర సర్వీసు

హైదరాబాద్, జనవరి 10

పారిశ్రామిక వివాదాలచట్టాన్ని అమలుజరుపజాలనికి వీలుగా రాష్ట్రంలో సిమెంటు పరిశ్రమను 1968జనవరి 21 వ తేదీనుంచి మరో అరువెలపాటు ప్రజోపయోగకర వస్తువుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

పాలకంపెనీలో యంత్రాలు

ఆరవై పశువుల్ని ఒకే రైతు నిర్వహించిన ఉదంతం

బాన్, జన 10

అన్నిపనుల్ని యంత్రాలేచేసే డైరీ ఫారంలాంటి పశ్చిమజర్మనీలోని ఆల్లెలో ఒకరైతు నిర్వహిస్తున్నాడు. ఇందులో ఉన్న వింత ఏమంటే అన్ని హంగులూ క్షేత్రంలోనే ఉన్నాయి. పశువులసంచాచిపెట్టడానికి గాడె కమతంలోనే ఉంది. పశువులమూత్రం, పేడ పట్టడానికి మనుషులుండరు. వాటంతట అవి మురుగు కాల్వలోనికి పోవడానికి ఏర్పాట్లున్నాయి. ఇంత అత్యధునాతన మైన పాలకంపెనీ చూడ్డానికి దూరదేశాల నుండి రైతులు వచ్చి వెళ్ళుతుంటారు.

ఫ్రెడరిక్ బెర్నార్డు అదర్శప్రాయమైన పాడి రైతు. ఆతనికి పాడినిచ్చే పశువులున్నాయి, ఆరవై ఒకటి పాయింట్ ఏడు ఐదు ఎకరాల పచ్చికబయలులో ఆ పశువుల్ని మేపి పాలకంపెనీని నిర్వహిస్తున్నాడు. ఈతనికి మరొకరెవరూ ఆసరాగా లేరు. ఇంత పనిని ఇతనొకడెలా నిర్వహిస్తున్నాడా అని ఆశ్చర్యం కలుగకమానదు, ఫ్రెడరిక్ మొత్తం ఫారాన్నంటనీ ఒకఫ్యాక్టరీగా నిర్వహిస్తున్నాడు. అదిఅందులోని రహస్యం, మిగతారైతులుకూడ అధునిక వ్యవసాయ పరికరాలు ఉపయోగిస్తున్నా మందల్ని కాయడానికి చొప్పు ముక్కలుముక్కలుగా చేయడానికి, దానావేయడానికి, యంత్రాలు వినియోగపరుచుకొనడానికి చేరవేయడానికి, పేడఎత్తడానికి మనుషులు కావాలి.

అయితే రెండేళ్ళ క్రిందటి వరకూ బెర్నార్డుకూడ ఇప్పటికి తనకున్న ముప్పైఐదు పాడి పశువులను ఇలాగే చేయవల్సివచ్చేది. అప్పుడు తన డైరీ పరుకు రామప్రీతి కావడంవల్ల పాత పద్ధతులకు స్వస్తిచెప్పాడు. ఇప్పుడు మునుపటిదానికన్న రెట్టింపు సంఖ్య పశువుల్ని నిర్వహిస్తున్నాడు. అంతా తానే చేసుకుంటాడు. పైగాఫారాన్ని ఇటలీ, స్విట్జర్లండు దేశాలనుంచి వచ్చే పోయేవారికి చెప్పడానికి కూడ అతనికి తీరిక ఉంది.

ఈతనిఫారములో ఆరవై ఆరు అడుగుల ఎత్తుగల పశుగ్రాసం గాదె. దీని వ్యాసం ఇరవై అడుగులు. పేడాదిపంట గడ్డిఅంతా ఇందులో పడుతుంది. తునకలు తునకలు చేయబడిన గడ్డి గాలి యంత్ర సహాయముతో గాదెలోనికి కొనిపోబడి ఆదమబడుతుంది. గాదెలో గ్రాసం మగ్గుతుంది. కాని పోషక పదార్థాలేమీ చెడిపోవు. సంవత్సరం అంతా ఉన్నప్పటికీ ఏమీ పాడవదు. పైగా పశువులు ఈ మాగిన గ్రాసం అంటే మక్కువ చూపిస్తాయి. బెర్నార్డు దీనిని అమెరికాలో చూచి తనక్షేత్రములో స్థాపించాడు. ఒక మీటనొక్కితే చాలు గాది తలుపు తెరచుకొని గ్రాసం ఆరవై ఆరడుగులు పొడవునా మోసుకుపోయే పీటకా మీదపడి పైనున్న గావపు తొట్టెలో పడుతుంది. పెంట మూత్రాలుకూడ మానవయత్నము లేకుండా ఒకవైపుకు చేరడానికి పేటవాలు కాంక్రీటు పద్ధతి అనుసరింపబడింది. పేడ, మూత్రము పేటవాలు వాటంవల్ల పెంట గోతిలోనికి పోతాయి. పశువుల కొట్టంఅంతా కాంక్రీటి చేయబడి పైనగడ్డి, రంపపు పొట్టు కల్లబడిఉంటుంది. పేడాదికిఒకటి, రెండుసార్లుకంటె ఎక్కువగాతుడవం. చుట్టూ మూయబడ్డ ఫారములో పశువుల కొట్టానికి, ప్రసవుతొట్టెకు మధ్య పశువులు స్వేచ్ఛగా విహరిస్తుంటాయి. అందుచేత కొట్టం అంత శీఘ్రముగా మురికి అవదు.

అధునాతనమైన ఈకొత్త పద్ధతి నేటి కార్మికాభావపరిస్థితులలో అనుసరించదగ్గదిగా కనిపించటంలేదు. (యు. పి. యస్.)

మరమగ్గాలపరిశ్రమ సమస్యల విచారణ

ఏడుగురు సభ్యులతో సంఘం

న్యూఢిల్లీ, జనవరి 10

మరమగ్గాల పరిశ్రమ సమస్యలను విచారించటానికి భారత ప్రభుత్వం శ్రీ ఆశోక్ మెహతా అధ్యక్షత క్రింద యేర్పాటు చేసిన సంఘంలో శ్రీ ఎ. ఆర్. భట్, శ్రీ. ఆ. కె. దేవరాజు, నాయుడు, నవాబ్ అజీజ్ రసూల్ డాక్టర్ డి. కె. మల్లూకాగ్, శ్రీ ఎం. సోమప్ప, శ్రీ కె. ఆర్. ఆరావుడన్. ప్రభృతులు దీనిలోసభ్యులుగా వుంటారు. మరమగ్గాల పరిశ్రమ యేర్పాటు, అభివృద్ధి, ఈపరిశ్రమలో వచ్చే లాభాలు. ఇది నిర్వహించవలసిన పాత్ర దీని ఉత్పత్తి లక్ష్యాలు, అధికారం యివ్వబడని మరమగ్గాలుఅతిగా పెరిగి పోవడానికిగల కారణాలు, చేనేత సహకార సంఘాలను మరమగ్గాల సహకార సంఘాలుగా మార్చగల అవకాశాలు. అందువలన కలిగే లాభాలు. మొదలైన అంశాలను ఈ సంఘం పరిశీలిస్తుంది. ఈ పరిశ్రమను స్థిరమైన ప్రాతిపదికపైన యేర్పాటు చేయడానికితగు సూచనలనుగూడాఈ సంఘం చేస్తుంది. ఈసంఘం తన నివేదికను ఆరు నెలలలో సమర్పిస్తుంది.

అసత్యాలు; అభూత కల్పనలు

చైనా ప్రచారంతీరు

పాత చింతకాయ పచ్చడి కబుర్లతో ఈవ్యాసాన్ని ప్రారంభిస్తున్నానే మో అని భయమేస్తోంది. ఏమైనాచింతచచ్చినా పులుపుపోవదు పుక్కిటి పురాణాల్లో కూడా సారం లేకపోలేదు. కొన్ని సూక్తులు అచంచలార్థము నిలచి వుంటాయి. యుద్ధకాలములో కొలి బలి అయ్యేది నిజంఅన్నది, అట్టిదే ఒక ఉక్తి. అంటే బూటకాలకూ, కల్లలొ

ప్రకటన

సహాయక నర్సుల శిక్షణ కోర్సులో ప్రవేశానికి స్త్రీ అభ్యర్థినుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. 1963 జనవరి 25వ తేదీలోపుగా అందునట్లు దరఖాస్తులు పంపాలి.

విశాఖపట్నంలోని కింగ్ జార్జి ఆసుపత్రి, హైద్రాబాదులోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, గుంటూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కర్నూలులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కాకినాడలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వరంగల్ లోని ఎం. జి. ఎం ఆసుపత్రి సూపరింటెండెంట్లకు పై దరఖాస్తులను పంపాలి.

హైద్రాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య సర్వీసులశాఖా డైరెక్టరుకు పంపే దరఖాస్తులను పరిశీలించడం జరగదు.

విద్యార్హతలు:-

ఈ శిక్షణలో ప్రవేశానికి ఎస్. ఎస్. ఎల్. సి. లేక హైస్. ఎస్. సి. లేక మెట్రిక్యులేషన్ పూర్తిచేసినదానీ అనుత్తీర్ణతగానీ కనీస విద్యార్హతగా పరిగణింపబడుతుంది.

శిక్షణ ప్రవేశ సమయానికి అభ్యర్థినుల వయస్సు 17 సంవత్సరాలకు తక్కువ గాకుండానూ, 30 సంవత్సరాలకు ఎక్కువ గాకుండానూ ఉండాలి.

గమనిక:

అవివాహితలు, సంతానములేని వితంతువులు మాత్రమే దరఖాస్తులు పంపాలి.

దిగువ తెల్పిన వివరాలతో దరఖాస్తులు పంపాలి. దిగువ తెల్పిన సర్టిఫికెట్లను దరఖాస్తుతోపాటు జతచేయాలి.

అ. ప్రభుత్వ వైద్యాధికారినుండి పొందిన శారీరకయోగ్యతా సర్టిఫికెటు

ఆ. పాఠశాల సర్టిఫికెటు (ధ్రువపరిచిన ప్రతిమాత్రమే)

ఇ. టీకాలు వేయించుకున్న లేక గత మూడు సంవత్సరాలలో తిరిగి టీకాలు వేయించుకున్న సర్టిఫికెటు.

ఈ విద్యాభ్యాసంచేసిన పాఠశాల అధిపతిమంత్రి పొందిన ప్రవర్తనా సర్టిఫికెటు.

శిక్షణ పొందదలచిన పైశిక్షణ సంస్థల ఆయా అధిపతులకు పైసర్టిఫికెట్లను పంపాలి.

సహాయక నర్సుల శిక్షణకై దరఖాస్తు

1. పూర్తి పేరు (విడి అక్షరాలలో)
2. తండ్రి పేరు
3. వయస్సు, జన్మించిన తేదీ
4. విద్యార్హతలు
5. జన్మస్థలం జిల్లా
6. ఒక్కరేవా / వితంతువా?
7. ప్రస్తుత చిరునామా
8. అవసరమైన అన్ని సర్టిఫికెట్లు జతచేయబడినవా

పై తెల్పిన సమాచారం నాకు తెలిసినంతవరకు నిజమయినదని నేను తెలియజేయుచున్నాను.

స్థలం
తేది

దరఖాస్తు దారు సంతకం

శిక్షణ కోర్సు కాలం:

ఇంగ్లీషు బోధనా భాషగా ఉంటుంది. 3 మాసాలపాటు ఈ శిక్షణ కొనసాగుతుంది. సెలక్టయిన అభ్యర్థినులు నెలకు రు. 50 ల (అన్ని కలుపుకుని) చొప్పున స్టయిపెండు పొందే అర్హత కలిగిఉంటారు.

ఇంటర్వ్యూకు పిలిచినప్పుడు అభ్యర్థినులు తమ స్వంత ఖర్చుపై సెలక్షన్ కమిటి ముందు హాజరుకావాలి.

అగ్రిమెంటు బాండు:

శిక్షణ పూర్తయిన తర్వాత వారి సర్వీసులు అవసరమైనపుడు కనీసం రెండు సంవత్సరాలపాటు ప్రభుత్వ సర్వీసులో ఉంటామని సెలక్టయిన అభ్యర్థినులు అగ్రిమెంటు బాండు వ్రాసి ఇవ్వాల్సి ఉంటుంది.

ఉద్యోగ అవకాశాలు:

అత్యవసర మిలిటరీ నర్సింగ్ సర్వీసులోకి డిప్యూటు చేయబడిన ప్రభుత్వ సివిల్ ఆసుపత్రుల రెగ్యులర్ స్టాఫ్ నర్సుల స్థానాలకు ఈ శిక్షణలో ఉత్తీర్ణులైన అభ్యర్థినులు అర్హులవుతారు. దీని ఏకమొత్తం నెల జీతం రు. 80 (అన్ని కలుపుకొని) లు ఉంటుంది. యీ నియామకాలకు తోడు వారు ఇష్టపడితే అన్ని హంగులుగల రెగ్యులర్ స్టాఫ్ నర్సులుగా ఉండడానికి వీలుగా పూర్తి కోర్సులో శిక్షణ పొందడానికికూడా వారు అనుమతింపబడతారు. రెగ్యులర్ నర్సు కోర్సు లేక సహాయక నర్సు మంత్రసానుల శిక్షణ కోర్సు శిక్షణ కాలంలో ఇప్పుడు శిక్షణ పొందిన కాలాన్ని లెక్కకట్టడం జరుగుతుంది.

కె. ఎస్. రావు
డైరెక్టరు, వైద్య సర్వీసులు

8వ సంయుక్త వారం!
విజయగోపాల్ ప్రొడక్షన్స్:
చిట్టితమ్ముడు
దర్శకత్వం: తిలక్. సంగీతం: పెండ్యాల.
తా: కాంతారావు, రాజశ్రీ, రమణారెడ్డి, రాజసులోచన, సూర్యకాంతం. గెస్టు తారలు: జగ్గయ్య. దేవిక.
సెలెక్టు-బాల్లారం సూర్ మహల్-అంబర్ పేట
ఆటలు: 2-00, 7-30, 10-30.
4వ వారం! మార్కండేయ-వరంగల్
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
జనవరి 12 శనివారం

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిసుధా వళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషము, 7-20 సంగీత శిక్షణ, 7 30 బృందగానము, 7-45 భక్తిగాన్, 8-00 అం-వా, 8-15 విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికులకార్యక్రమం, పరిశ్రమలు- పర్యాటక ప్రాంగణము, వార్తావాహిని, సినిగీత, 1-00 వనితా వాణి, 1-30 రేడియో కళాశాలవిశ్వ విద్యాలయాలకు, కదంబ కార్యక్రమము-సమర్పణ: హైద్రాబాదు కళాశాల విద్యార్థులు, 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 ప్రసార సమాప్తి.

8-30 బాలానందం పిల్లల కార్యక్రమము, రారండోయ్, పిట్ట-కుట్ట పాటకథలోగిసపాటలు,దొడ్డమ్మకబుర్లు, మీ పకవకలు, 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-10 నవరస ఉర్దూలో మ్యాగజైన్ కార్యక్రమం 7-00 తె-వా, 7-15 కలంమేఱఖ్వాల్ ముజా అహ్మద్, 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-30 ఉ-వా, 7-45 ఆంగ్ల కార్యక్రమము, 8-00 వర్తమానము, 8-10 విరామ సంగీతము, 8-15 ఆంగ్ల కార్యక్రమం, 8-25 విరామ సంగీతము, 8-30 ఢిల్లీ నుండి రిలే),8-40విరామసంగీతం,8-45 చెప్పుకోతగ్గవార్తలు-వార్తాసమీక్ష8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్ల కార్యక్రమం, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము దేశ భక్తి పాటలు (ఢిల్లీనుండి రిలే), 11-05 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

హైద్రాబాదు-బి

69.42 మీ (8655 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-05 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-05 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైద్రాబాదు ఎ వలె, 2-00 వాతావరణ సూచన, ఎమ్. శేషరావు:వయొలిన్, 2130 ప్రసార సమాప్తి.

3-30 హైద్రాబాద్ ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రసంగము, 8-00 శాస్త్రీయ సంగీతము, 8-15 హైదరాబాద్ ఎ వలె, 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ:6-30 సుప్రభాతం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 నేటి విశేషము, 7-20 సంగీత శిక్షణ, 7-30 వాద్య బృందము, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 వయొలిన్, 9-00 వార్తాసమీక్ష, 9-05 ప్రసారసమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే), 1-00 వనితావాణి, స్త్రీల కార్యక్రమము, నిత్యకల్యాణం జాతీయ సమైక్యతా కార్యక్రమం-పాల్గొనువారు:- నళామున్నిసా, హిల్దా హెలెన్, లీలా భట్, సుశీలా దేశాయ్, 1-30 విశ్వవిద్యాలయాలకు. 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము, భోగి పండుగ బొమ్మలు, పిల్లల పండుగ కార్యక్రమము, 3-00 ప్రసారసమాప్తి.

సా:6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, స్వామి వివేకానంద రూపకము రచన: బి. సహజానంద, మార్కెట్ ధరలసమీక్ష, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము ఫిల్మ్సంగీతం, విశేషాలేమిటి? చేయంగల విన్నపాలు, 7-30 భక్తి విశేషాందులు- ప్రసంగము, 7-40 కల్పలత-శ్రోతలుకోరినపాటలు 8-15 ఉభయ భాషలలోపరిశ్రోతలడిగిన రాశకు జవాబులు, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతం, 8-45 హైదరాబాదు వలె 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఆంగ్ల కార్యక్రమము, 9-30 నాటికి వేదు నాటిక- రచన: విశ్వనాథ కవిరాజు; 9-45 అఖిల భారత సంగీత కార్యక్రమము దేశ భక్తి పాటలు (ఢిల్లీ నుండి రిలే), 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రక్షణ నిధికి విరాళాలు

హైద్రాబాద్, జనవరి 10

జాతీయ రక్షణ నిధికి రాష్ట్రంలో ఇంత వరకు రూ. 1,11,17,249 లు, 47, 807 గ్రాముల బంగారం విరాళముగా అందాయి.

నృత్య సంగీతోత్సవము ద్వారా వరంగల్లులో 6 వేలు వసూలు

జాతీయ రక్షణనిధినిమిత్తం కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షతన మున్సిపాల్టీ పౌరరక్షణ సమితి ఆధ్వర్యాన యీనెల 6 వ తేదీన నృత్య సంగీతోత్సవంఒకటి నిర్వహించబడింది.

దీనిద్వారా 6 వేల వసూలయింది. మున్సిపాల్టీ పౌరరక్షణ సమితి కార్యదర్శి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె. రామకృష్ణయ్య చౌదరి ధన్యవాదాలు అర్పించారు. శ్రీ వి. ఉమారెడ్డికూడా పాల్గొనింపారు.

నాటక ప్రదర్శన ద్వారా తుంగతుర్తి విద్యార్థుల వితరణ

నల్గొండజిల్లాలోని తుంగతుర్తిజిల్లా పరిషత్తు హైస్కూలు విద్యార్థులు జాతీయ రక్షణనిధి నిమిత్తము ఒక నాటకము ప్రదర్శించి వెయ్యి రూపాయలు వసూలుచేసి సమర్పించారు.

సూర్యాపేట మార్కెట్ కమిటీ వారు 2 వేలు వసూలుచేసి ఇచ్చారు.

కోదాడు గ్రామానికిచెందిన పేద లంబాడా కార్మికులు రు. 350 నగదు, 30 గ్రాముల బంగారము విరాళము ఇచ్చారు.

కప్పర్లలో వసూళ్లు

ఆదిలాబాద్ సమితి ఆధ్వర్యమున ఉన్న కప్పర్ల గ్రామమందు వ్యవసాయ కార్మికులు తదితరులు కలిసి ఒక వెయ్యిరూపాయలు జాతీయరక్షణనిధి సహాయార్థము ఆదిలాబాదు పంచాయతీసమితి అధ్యక్షునికి అందజేశారు.

ఇక్కడ జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు తమ ఒకదినము వేతనము విద్యార్థులు ఒక్కొక్కరు రు. 25 న. పై. ల చొప్పున 50 రూపాయలు జాతీయ రక్షణనిధికి విరాళాలు అందజేశారు కూడా.

రైలుతో శకటం గ్రుద్దుకోగా ఒకని మృతి

బొంబాయి, జనవరి 10

కాపలా ఉండని లెవల్ క్రాసింగ్ వద్ద ఒక ప్యాసెంజరు రైలుతో ఒక శకటము గ్రుద్దుకొని శకటపు డ్రయివరు చనిపోయాడు. దానిలో గల మరో ఇద్దరు గాయపడినారు. ఈ ప్రమాదము నేటి మధ్యాహ్నము భోపాల్ కు 28 కిలోమీటర్ల సమీపములో జరిగింది రైలులోని ప్రయాణికులకు రైల్వేసిబ్బందికి ఎట్టి నష్టము కలగలేదు.

రక్షణనిధికి కళాకారుని కానుక

ఆర్టు ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ సందర్భంలోగుజరాత్ గవర్నర్ కు సమర్పణ

(మా. వి)

హైద్రాబాదు, జనవరి 10

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో యేర్పాటు చేయబడ్డ చిత్రకళా ప్రదర్శన శాలలో ప్రదర్శనకు వుంచబడ్డ చిత్రాలలో ఉత్తమచిత్రముగా ఎంపికచేయబడ్డ శ్రీ సి. హెచ్. సూర్యప్రకాశ్ గీసినచిత్రానికి బహుమతి లభించింది. చిత్రకళాకారుడు శ్రీ సూర్యప్రకాశ్‌కు యీ సందర్భములో బంగారుపతకము రూ. 250 నగదును నిన్న ఎగ్జిబిషన్ ఆవరణలో జరిగిన సభలో గుజరాత్‌గవర్నర్ నవాబ్ మెహదీ నవాజ్‌జంగ్ బహూకరించారు. శ్రీ సూర్యప్రకాశ్ తనకు లభించిన యీ రెండువస్తువులను రక్షణ నిధిగా యిస్తున్నట్లుతెలుపుతూ వాటిని గుజరాత్‌గవర్నర్‌కు సమర్పించారు. ఆయన కళాకారుని ఆదర్శాన్ని అభినందించారు.

ఈ కళాకారుడు రాష్ట్రసమాచార పౌరసంబంధాల శాఖలో పనిచేస్తున్నారు. గతములో జరిగిన చిత్రకళా పోటీలలో యీయన గీసిన చిత్రాలకు చాలా బహుమతులువచ్చాయి.

ఆలిండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ఆవరణలోని ఆర్టు గ్యాలరీలో యేర్పాటుచేయబడ్డ 22వ అఖిలభారత చిత్రకళా ప్రదర్శనానికి గుజరాత్‌గవర్నర్ నవాబ్ మెహదీ నవాజ్‌జంగు నిన్న సాయంత్రం ప్రారంభోత్సవము చేశారు. హైద్రాబాదు ఆర్టు సొసైటీ ఎగ్జిబిషన్ సొసైటీ సంయుక్తాధ్వర్యాన యీ కళాప్రదర్శన మేర్పాటు చేయబడినది. నవ్యకళా రీతులను ప్రతిబింబింపచేయు ప్రముఖ కళాకారులుగీసిన చిత్రాలు యీ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనకుంచబడ్డాయి. గుజరాత్‌గవర్నర్ తమ ప్రసంగములో హైద్రాబాదు ఆర్టు సొసైటీ ఎగ్జిబిషన్ సొసైటీ నిస్తున్న కళాసేవను ప్రస్తుతించారు. ఈ రెండు సంస్థలు పస్తున్న కృషివల్ల కళాకారులకు తగిచేంత ప్రోత్సాహము లభించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. కళాకారులకు ఉపయోగకరమయిన సృజనాత్మక సూచనలను కూడ చేశారాయన మహిళలకొరకు పాలిటెక్నిక్ సంస్థను నిర్వహిస్తున్నందుకు రక్షణ నిధికి విరాళాలు సేకరించి పంపిన సందుకు ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులను అభినందిస్తూ కళాకారులకుసహాయము కూడ చేయగలరన్న ఆశాభావాన్ని వెల్లడించారు. సొసైటీఅధ్యక్షులు శ్రీ ఎల్. ఎస్. గుప్త అతిథులకు స్వాగతము చెప్పారు.

ఆయుర్వేద విశ్వవిద్యాలయ స్థాపనకు కేంద్రం తలంపు

రాష్ట్ర వైద్య మంత్రి వెల్లడి

హైద్రాబాద్, జన 10

భారత ప్రభుత్వం ఒక ఆయుర్వేద విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని తలపెడుతున్నట్లు రాష్ట్ర వైద్య మంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. ప్రసాద్ నేడు తెలిపారు.

ఆయుర్వేద యూనివర్సిటి స్థాపించబడిన విమ్మట స్థానిక ఆయుర్వేద కళాశాలను దానికి అనుబంధించగలమని కూడా ఆయన చెప్పారు.

రాష్ట్ర వైద్య వ్యవహారాల అత్యవసర సమితి మూడో సమావేశం వైద్య మంత్రి ఛేంబర్స్‌లో నేడు జరిగింది. లయన్స్ క్లబ్ ఐ. ఎం. ఏ, సెయింట్ జాన్ అంబులెన్స్ బ్రిగేడ్, ఆంధ్ర యువతీ మండలి, నవజీవన మండలి, భారత సేవక సమాజ్, రోటరీ క్లబ్ మున్నగు సాంఘిక సేవా సంస్థల కార్యకలాపాలు వర్ధింపజేయబడ్డాయి.

దిగ్విజయ-12-62నాడు కోరములేనందున వాయిదా వేయబడిన కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయ అవసర మహోజనసభ, ది 11-1-63 శుక్రవారము సాయంత్రము 6గంటలకు నిలయ భవనములో సమావేశమగును.

రాకపోకలు

ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవ రెడ్డి జనవరి 17వ తేదీ ఉదయము 9 గంటలకు హైద్రాబాదునుంచి బయలుదేరి జడ్చర్ల వెళ్లుతారు. అచ్చట బహిరంగసభలో ఉపన్యసిస్తారు. కల్వకుర్తి, ఆమనగల్ రక్షణ సంఘాల సభ్యులను కలుసుకుంటారు. అచ్చటినుంచి మధ్యాహ్నము పాలెంవెళ్లి విజ్ఞప్తి, రేవల్లి జిల్లాకుల రక్షణ సంఘాల సభ్యులను కలుసుకుంటారు. అచ్చటి నుంచి వనపర్తి వెళ్ళి వనపర్తి, అడ్డకల్, సభాపూర్ జిల్లాకుల రక్షణసంఘాల సభ్యుల సమావేశంలోపసంగిస్తారు ఆపానుంచి జాగీరు మహబూబునగరం చేరుకొని బహిరంగసభలో ఉపన్యసిస్తారు. జిల్లా రక్షణ సమితి సభ్యులను కలుసుకుంటారు. అదేరోజు రాత్రి 11-30 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

బ్రిటన్ పట్టణాలచే భారత గ్రామాల దత్తత

న్యూఢిల్లీ, జనవరి10

బ్రిటన్‌లోని పట్టణాలు నగరాలు రెండు వందల భారత గ్రామాల దత్తత చేసుకున్నాయి. ఇవి ఈ భారత గ్రామాలలో దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి వాని అవసరాల పూర్తికి తోడ్పడుతాయి.

ఫోకర్ ఫ్రండ్‌షిప్ ఎయిర్ కాస్ట్ సర్వీసు

మద్రాస్, జన 10

ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ బొంబాయి- హైద్రాబాద్ బెంగ్లూర్; బెంగ్లూర్-తోయంబత్తూరు, బెంగ్లూర్-మద్రాస్ సెక్టర్లపైఫోకర్ ఫ్రండ్‌షిప్ ఎయిర్ కార్పొ సర్వీసును నిన్నటి నుండి ప్రవేశ పెట్టింది.

19వ సంయుక్త వారం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్:
రక్త సంబంధం
(తెలుగు)
దర్శకుడు: ఎ. మధుసూదనరావు
సంగీతం: ఘంటసాల
రాహత్- ముషీరాబాద్
ఆటలు: 2-00, 7-30, 10-30.
—ఇండియా రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి
జయంతి పిక్చర్స్ వారి:
శ్రీ కృష్ణార్జున యుద్ధము

నిర్మాత, దర్శకుడు: కె. వి. రెడ్డి B. Sc. (Hons)
తా: ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, బి పద్మాదేవి, గుమ్మడి, వి. నాగయ్య, ఎస్. వరలక్ష్మి, శ్రీరంజని, ఛాయాదేవి, మిక్కిలినేని, కాంతారావు, చదలవాడ, కుటుంబరావు.
ప్రభాత్- హైద్రాబాద్ ప్యారడైజ్- సికింద్రాబాద్
రోజుకు నాల్గు ఆటలు:
10-30, 2-00, 7-30, 10-45 గం॥
అభిమానులు కలుగకుండా మీ సీట్లు అడ్వాన్సుగా బుక్ చేసుకోండి
మరియు రామా వరంగల్ హనుమాన్ రాయ్‌చూర్ మోహన్ నిజామాబాద్ సుందర్ ఖమ్మం
—విజయ విడుదల.

10వ సంయుక్త వారం!
సారథి స్టూడియోస్:
ఆత్మబంధువు
దర్శకత్వం: రామకృష్ణ
దీపక్ రాజేశ్వర్
ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 7-30, 10-30
—నవయుగ.

నేడు సా॥ 3-15 గం. గొప్ప విడుదల
సుబోధ్ ముఖర్జీస్ ప్రొడక్షన్:
"జంగ్లీ" (ఈస్టుమన్ కలర్)
తా॥ షమ్మీకపూర్, సైరాబాను, లలితాపవార్.
నిర్మాత అండ్ దర్శకుడు: సుబోధ్ ముఖ
సంగీతం: శంకర్-జైకిషన్
నౌరంగ్- హైద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30,
ప్రత్యేక ఏర్పాట్ల వల్ల, ఆటలందు వేళలలో మార్పులేదు.
అద్భుత ఆకర్షణ:- "హైద్రాబాద్ అండ్ సికింద్రాబాద్‌లలో "రజతోత్సవముల"రీళ్లు చూపబడును.

4వ సంయుక్త వారం!
ఈగల్ ఫిల్మ్స్:
★ ప్రొఫెసర్ ★
(ఈస్టుమన్ కలర్)
తా: షమ్మీకపూర్, కల్పన, ప్రవీణ్ చౌదరి, ప్రతిమాదేవి, లలితాపవార్.
PROFESSOR
రాయల్ హైద్రాబాద్ & నటరాజ్ (మూవీ థియేటర్) మహబూబ్ కాలేజీ ఎదుట. సికింద్రాబాద్
ఆటలు: 2-30, 7-30, 10-30.
మరియు ప్రకాష్- గుల్బర్గా. సాదియా- బారంగాబాద్.
—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

10వ సంయుక్త వారం!
మహబూబ్ ప్రొడక్షన్స్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు:
సన్ ఆఫ్ ఇండియా
టెక్నికలర్ ప్రింటు - గేవాకలర్ అండ్ స్కోప్ చిత్రం
పాలెస్-హైద్రాబాద్ అజంతా-సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 7-30, 10-30.
8వ వారం: లిబర్టీ- నాందేడ్.
—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

ప్రేక్షకుల కోర్కెపై
నేడే సా॥ 2-15 గం॥ గొప్ప విడుదల
జెమినీ వారి: **పైగామ్**
తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, బి. పద్మాదేవి, పండరీబాయి, జానీవాకర్.
అశోక్- హైద్రాబాద్
ఆటలు: 2-15, 7-30, 10-35.

త్వరపడండి: త్వరపడండి:
పత్రికా దిన నిధి సహాయార్థం
గురుదేవ్ టాగూర్ సంగీత్ కళా నికేతన్ సమర్పించు
గోపీకిషన్ బృందం ప్రదర్శన
జుగల్ బంది
సమతా ప్రసాద్‌కు ఛాలెంజి
మరియు సరి అంశాలతో గోపీకిషన్ బృందంవారి నృత్యనాటికలు
16-1-1963 రాత్రి 8-30 గం.
ఎగ్జిబిషన్ థియేటర్ హైద్రాబాద్
రేట్లు:- రు. 25/- 15/- 10/- 5/- 3/- 2/-
రు. 25/- మరియు 15/- హైద్రాబాద్ పర్యాత్ టాకీసులో రిజర్వేషనులు చేసుకోవచ్చును.

టికెట్లు దొరుకు స్థలములు: ప్రభాత్ టాకీస్, కాచిగూడ, ముకుంద్ ఎలక్ట్రికల్స్, సుల్తాన్‌బజార్, అయూబ్ బూట్ హౌస్, పత్తర్‌గట్టి, హోటల్ పాలెస్, స్టేషన్‌రోడ్ వాంపల్లి, షాహ్‌మహల్ సుల్తాన్‌బజార్.

రాష్ట్రపతి అవార్డు చిత్రాల వారం
జాతీయరక్షణ నిధికి ఉదారంగా విరాళాలివ్వండి

శంభు ఫిల్మ్స్ వారి **నవ్విన బంటును**

నేడే చూడండి:

తారలు: నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు, రేలంగి, గుమ్మడి.
డైరెక్షన్:- ఆదుర్తి.

ది ల్లాద్- హైదరాబాద్ లో
ఆటల సమయం: 2.00, 7-30, 10-30.
—రేపు "జయభేరి"

సంక్రాంతి ఆకర్షణ:

14-1-63 సోమవారం సా॥ 2-00 గం॥

గొప్ప విడుదల

ఎమ్. ఏ. వి. పిక్చర్స్:

* ఎదురీత *

(తెలుగు)

దర్శకత్వం: డి. ఎస్. నారాయణ్
సంగీతం: కె. వి. మహదేవన్

తా॥ శాంతారావు, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, కృష్ణకుమారి, గిరిజ, శారద, హేమలత.

బసంత్ హైదరాబాద్ — **అలంకార్** సికింద్రాబాద్
ఆటలు: 2-0, 7-30 మరియు 10-30.

నేడే ఉ॥ 11-30 కు గొప్ప విడుదల

మహత్తర సన్నివేశములతో నిండిన అపరాధ పరిశోధక కథావస్తువు.

వర్మా ప్రొడక్షన్స్:

ఆంఖ్ మిచోలి

తా॥ మాలాసిన్హా, శేఖర్, అనూప్ కుమార్, వజీర్.

దర్శకత్వం: రవీంద్ర దేవ్
సంగీతం: చిత్రగుప్త.

లిబర్టీ- బషీర్ బాగ్. హైదరాబాద్ — **ప్రకాశ్**- మంగళ్ హాట్ హైదరాబాద్

రెండు థియేటర్లలో 4 ఆటలు: ఉ॥ 11-30, 2-30, 7-30, 10-30

మినర్వా- సికింద్రాబాద్
శుక్ర, శని, ఆది 3 ఆటలు: 2-30, 7-30, 10-30
ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

Edited printed and pblished by N. NrothmReddy M. A for the Golkonda Publication Ltd at Golkonda Pintinrg Press Hyderabad (A. P.)

సాలార్ జంగ్ బహదూర్ చే సేకరించబడిన
అమూల్యమైన వస్తువుల
నవాబ్ సాహెబ్ ఎటీస్యాలెస్ దివాన్ దేవిడి యందు
1968 జనవరి 27 ఆదివారం
బహిరంగ వేలములో అమ్మబడును

క్యూరియోస్, కట్లరీ, సిల్వర్ వేర్ ఇ. పి. వేర్, చాందిలీ భాగములు, ఫర్నీచర్, ప్రేమ్డ్ ఆయిల్ పెయింటింగ్స్ ఎంగ్రేవింగ్స్, ఎట్చింగ్స్, నిర్మాణపు వస్తువు మొదలగు అనేకరకముల వస్తువులు గలవు.
1968 జనవరి 25, 26 తేదీలు తనిఖీ.
కె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్:
ఫోన్: 5111.

హెవీ ఎలక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్
(కేంద్రప్రభుత్వ నిర్వహణలో)
హెవీ పవర్ ఎక్విప్‌మెంటు ప్లాంట్, హైద్రాబాద్-దక్కన్.

టెండర్ నోటీసు నెం. 29

హైద్రాబాద్ (దక్కన్) సమీపమున రామచంద్రాపురం వద్దగల హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్‌కు సంబంధించిన దిగువ పనులకు, భారత ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, రైల్వేలు, మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసులలో రిజిస్టరయిన కంట్రాక్టర్లనుండి ప్రాజెక్టు ఇంజనీర్ చే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి: టెండరు డాక్యుమెంట్లు (మార్చుటకు వీలు లేనివి) ప్రాజెక్టు ఇంజనీర్ కార్యాలయములు: ఫతేమైదాన్ రోడ్ (హైదరాబాదు-4. (ఆం. ప్ర.) నుండి దిగువ నుదాహరించిన పైకమును నగదు లేక మణియార్డరు ద్వారా చెల్లించి పొందవచ్చును. యీ పైకం ఏ పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు. టెండరు డాక్యుమెంట్లు 16-1-1968 నుండి 22-1-1968 వరకు పని వేళలలో అమ్మబడును. టెండర్లు ప్రాజెక్టు ఇంజనీర్ చే 24-1-1968 సాయంత్రము 15-0 గం॥ వరకు తీసుకోబడును. అదే రోజు సా॥ 15-05 గం॥ ప్రాజెక్టు ఇంజనీర్ కార్యాలయములో టెండర్లు తెరువబడును.

పని పేరు	అంచనా పైకం	డిపాజిట్ పైకం	పూర్తిచేయ వలసినగడువు	టెండరు డాక్యుమెంటుఖరీదు
	రూ.	రూ.		రూ.
హైద్రాబాద్ సమీపమున రామచంద్రాపురంవద్ద హెవీపవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్ ప్రదేశంలోని శిక్షణ స్కూలు భవనము పూర్తిచేయుటకు గ్లేజింగ్ పెయింటింగ్సు మొదలగు వాటితో బి.ఎస్.బి. స్పెసిఫికేషన్ ఖాయ పరచుచు స్టీల్ కిటికీల పట్లయి, అమర్చుటకు.	24,000/-	480/-	2 నెలలు	5/-

(సం) ఎన్. రామారావు
ప్రాజెక్టు ఇంజనీర్

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారి వర్ధంతి

రాజమండ్రి, జనవరి 10

శ్రీ వీరేశలింగం పురమందిరంలో (అష్టాన కవి స్వర్గీయ శ్రీ శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రి ద్వితీయ వర్ధంత్యుత్సవంగతవారంలో జరిగింది. డా॥ శ్రీ తోలేటికనకరాజు (ఎం. ఎల్. వి) సభకు అధ్యక్షత వహించారు. శ్రీయర సూరి మల్లికార్జునరావు సభను ప్రారంభిస్తూ శ్రీకృష్ణమూర్తి శాస్త్రిగారివంటి పండితులను సహృదయులను మనము చూడలేమన్నారు.

అధ్యక్షులు ఉపన్యసిస్తూ శ్రీ కృష్ణమూర్తి శాస్త్రి గారు మహాకవులని కొనియాడారు.

శ్రీయుతులు తోగంటి దుర్గా మల్లికార్జునరావు, కె. వి. రత్నం, వరకూరి, ముట్నూరి సోమసుందరము, అవసరాల రామరాజు, రామేన అదినారాయణ, పెమ్మరాజు గోపాలరావు గార్లు శ్రీ శాస్త్రిగారి జీవిత విశేషము గురించి మాట్లాడారు.

శ్రీయుతులు దేవోజు చిన్నయ ప్రభృతులు, మండిగ రాజారావు గార్లు పద్యాలు చదివారు. శ్రీ బుగ్గా పాపయ్య శాస్త్రిగారు వందనసమర్పణ చేశారు.

పామర్రులో

తారతీసమితి ఆధ్వర్యమున పామర్రులోని శ్రీ దత్తాత్రేయ విద్యాలయములో కవి సార్వభౌమ శ్రీ శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రిగారి ద్వితీయ వర్ధంత్యుత్సవం జరిగింది. సభకు శ్రీ తోగంటి దుర్గామల్లికార్జునరావు అధ్యక్షత వహించారు.

బాబురు దైవప్రార్థన చేశారు. శ్రీ కృష్ణమూర్తి శాస్త్రిగారు యుగపురుషులు. ఇన్ని గ్రంథాలు వ్రాసిన కవి ఆంధ్రదేశములో ఇంతవరకుపుట్టలేదని శ్రీయుతులు టి. వీరాంజనేయులు, తాగంటి శరభయ్యగార్లు ప్రసంగించి తోహోర్లుఅర్పించారు.

మీ ఆనందమునకు

శంకర్ జైకిషన్

ఎన్నటికి మరువరాని మహత్తర చిత్రములో తన నూతన కూర్పుతో మీకు అందజేయుచున్నాము శాశ్వతమైన పాటలు:

(1) "ముఝ్‌కో అప్నే గలే లగాలో ఏ మేరె హమ్‌రాహి"
(2) "మన్ తేరా తన్ యోగీ కైసా బనా"
(3) "దిల్ తుఝ్‌కో దియా ప్యార్ మే మున్కర్"
(4) "యే అంసు మేరె దిల్ కీ జబాన్ హై"
(5) "మై అల్ బేల జవాన్ హూఁ రంగీల"
(6) "ఓ దిన్ యాద్ కరో"
(7) "కర్కె బిస్కా ఇంతెజార్"
(8) "ఓ చలే ఝుటా కీ దామన్"

ప్రసాద్ ప్రొడక్షన్స్

హమ్‌రాహి

తా॥ రాజేంద్రకుమార్, అమిత, మరియు మెహమూద్.

నిర్మాణం: ప్రసాద్ — దర్శకత్వం: టి. ప్రకాశరావు — మాటలు అండ్ కథ ఇందర్ రాజ్ ఆనంద్

పై పాటలను హెచ్. ఎమ్. విరాడర్సు మరియు రేడియో సిలోన్ ద్వారా వినండి:

జంటనగరములలో
మీ అభిమానథియేటర్లలో త్వరలో రానున్న
యీ చిత్రమునకై ఎదురుచూడండి.

మీ ప్రియతమ నటులు నాట్యం చేసే ఇరుగు పొరుగు యువతీ యువకులు

నేటినుంచి ప్రదర్శనయాత్ర ప్రారంభిస్తున్నారు. **నేడే చూడండి!**

నూతన సంవత్సరాభివందనములతో,,,,,



సంగీతం:- **మాస్టర్ వేణు.**

నటీనటులు:- ఎన్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, సి. ఎస్. ఆర్, బాలయ్య, కృష్ణకుమారి, గిరిజ, సంధ్య, జానకి, ఇ. వి. సరోజ, విజయలక్ష్మి — మరెందరో మహామహులు.

★

మీ అభిమానథియేటర్లలో
సాగర్-(హైదరాబాదు) **మనోహర్**-(సికింద్రాబాదు)
11, 12, 13, 14, తేదీలలో ప్రతిరోజు 4 ఆటలు:
పగలు 10-30, 2-30, రాత్రి 7-30, 10-30 గం.

అంబా లక్ష్మి- వరంగల్ — ప్రభాత్- ఖమ్మంమెట్